WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, సెప్టెంబర్ 27, 2024 | సంపుటి - 21 | సంచిక 10 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




అధికారికంగా.. బ్లాక్ టిక్కెట్ల

## దందా

కొత్త సినిమాల విడుదలలో నయా ట్రెండ్

అగ్ర హీరోల సినిమాలు విడుదల సందర్భంగా టిక్కెట్ల రేట్లు పెంచి రెండు వారాల్లోనే పెట్టిన పెట్టుబడి వచ్చేలా సినిమా నిర్మాతలు ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా వారికి రేట్లు పెంచుకునేందుకు సహకరిస్తున్నాయి. ఇకపోతే మిడ్‌నైట్ ఫ్యాన్స్ షో, బెనిఫిట్ షోలు వేయడం ద్వారా మరింత గుంజేస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం అర్ధరాత్రి దేవర బెనిఫిట్ షోలను ఏర్పాటు చేశారు మేకర్స్. హైదరాబాద్‌లో మొత్తంమీద 20కి పైగా థియేటర్స్‌లో మిడ్ నైట్ షోలు ప్లాన్ చేశారు.

జర్నలిస్టుల అక్రిడేషన్

## 3 నెలలు పొడిగింపు

**హైదరాబాద్:** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియ నుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధి కారులు తెలియజేశారు.

రఘురాములకోట

# అందరికీ వాటా

కొండంత అండతో కొనసాగుతున్న దందా

- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

జగిత్యాలలో ఆగని రేషన్ అక్రమ రవాణ | అంతా తెలిసినా అడ్డుకుంటలేరు






**ప్రత్యేక ప్రతినిధి జగిత్యాల నుంచి(నినాదం):**

రేషన్ అక్రమ రవాణాకు జగిత్యాల జిల్లా అధికారిక కేంద్రంగా మారింది. కొందరు తమ కాలనీని అడ్డాగా చేసుకుంటే, జగిత్యాలకు చెందిన ఓ వ్యక్తి ఏకంగా తన రైస్ మిల్లునే రేషన్ అక్రమ దందాకు కేంద్రంగా మార్చుకున్నాడు. నిత్యం రాత్రీపగలు టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని స్థానిక రఘురాముల కోట సమీపంలోని తన మిల్లుకు తరలించుకుంటున్నాడు. ఆపై అధిక ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నాడు. దీంతో ఆ రఘురాముల కోట వ్యవహారంలో అధికారులందరికీ వాటాలున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### రవాణా వేళలు..అక్రమ లీలలు

సదరు ఈ దందా పక్కా ప్లాన్ ప్రకారం టైం టు టైం జరుగుతున్నట్లు తెలిసింది. రాత్రి 8 నుండి 12 వరకు,మరుసటిరోజు ఉదయం 5 నుండి మధ్యాహ్నం వరకు వాహనాలు సదరు మిల్లులోకి వెల్తున్నట్లు సమాచారం. ధర్మపురి క్రాస్ రోడ్ లోని ఓ వే బ్రిడ్జివద్ద తూకం ▸▸తరువాయి2లో..




తిరుమలకు రాజకీయ

## ఆజ్యం పోస్తున్న పార్టీలు

కల్తీ నెయ్యిపై డ్రామాలు కట్టిపెట్టాలి



తిరుమల లడ్డూ వ్యవహారంతో రాజకీయాల్లో కూడా కుదుపు వస్తోంది. పరస్పర విమర్శలు దుమ్మెత్తి పోసుకోవడాలు సాగుతున్నాయి. నిజంగానే తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం జరిగితే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పక్కకు పోయింది. పాపపరిహారార్థం అంటూ... పూజలు సాగుతున్నాయి. నెయ్యిని సరఫరా చేసిన వారిని దోషిగా నిలబెట్టాలి. 4లో..

## బేస్ క్యాంపులే లక్ష్యం

- భద్రతా బలగాల స్థావరాలపై విరుచుకపడుతున్న మావోయిస్టులు
- చాకచక్యంగా తిప్పికొడుతున్న పోలీసులు



"2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని సాక్షాత్తు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలతో తాడోపేడో తెలుసుకుంటాం అన్నట్లుగా మావోయిస్టులు తెగబడి బేస్ క్యాంపులపై దాడులు చేస్తున్నారు. మావోయిస్టులు, పోలీసుల నడుమ యుద్ధం అటవీప్రాంత ఆదివాసీలకు వణుకు పుట్టిస్తోంది"

**- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**

3లో..

ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వ

# ప్రథమ ప్రాధాన్యత

- రాష్ట్రంలో ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా కేన్సర్ సెంటర్ ప్రారంభం
- పేదలకు అత్యాధునిక క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి



**హైదరాబాద్,సెప్టెంబర్26(నినాదం):**

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా కేన్సర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రం పేద ప్రజలకు అత్యాధునిక క్యాన్సర్ చికిత్సను అందుబాటు ధరలలో అందించనుంది. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు'అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

### ఆంధ్ర మహిళా సభ - సేవా నిరతికి ప్రతీక

కార్యక్రమంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ చైర్మన్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధురాలు, పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ 1937లో పేదలకు సేవ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఆంధ్ర మహిళా సభను స్థాపించారని గుర్తు చేశారు. 2లో..

ఫార్మా సిటీ రద్దు వెనుక

## వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడితే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



2లో..

**రాజన్న సిరిసిల్ల, నినాదం:** హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు.

మూసీ పరివాహకంలో

# అధికారుల సర్వే

- అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం
- ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక
- ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు



**హైదరాబాద్,సెప్టెంబర్26(నినాదం):**

రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని ▸▸తరువాయి2లో..

అధికారుల తప్పిదానికి

## సాక్ష్యం కాళేశ్వరం

- నాణ్యత విషయంలో రాజీపడరాదు
- 700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు
- ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
- గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

వివరాలు 2లో..

దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల

## అభివృద్ధి

పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ:** దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. పుణె, ఢిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. 2లో..

శుద్ధి జలమా..

# గరళమా..!



- పుట్టగొడుగుల్లా వెలిసిన వాటర్ ప్లాంట్లు
- విచ్చలవిడిగా రసాయనాల వాడకం
- భూపాలపల్లి జిల్లాలో కోట్ల వ్యాపారం
- రోగాల భారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, సెప్టెంబర్,26(నినాదం):**

నీటి శుద్ధిలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు. క్యాన్ నీటికి అలవాటు పడిన ప్రజలు రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. పేరుకే మినరల్ వాటర్ కాని తాగి చూస్తూ అంతా కెమికల్స్ అని తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా అటు అధికారులు గాని, ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలంటే పది రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఆనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వైద్యులు చెబుతుంటారు. నీటిని కాచి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ 2లో..

జలమే జగతికి మూలం.. అలాంటి జలం కలుషితమవుతుంది. మినరల్ వాటర్ పేరుతో కెమికల్స్ వాటర్ సరఫరా చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతుంది. మూడు ప్లాంట్లు.. ఆరు క్యాన్లు అనే తరహాలో దినదినాభివృద్ధి చెందుతుంది. పుట్టగొడుగుల్లా వాటర్ పాంట్లను ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వాహకులు లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.





అమృత్ టెండర్లలో

## అవినీతి ఆరోపణలు

బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు లీగల్ నోటీసులు

**హైదరాబాద్, నినాదం:** అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయనకు లీగల్ నోటీసులు 02

బీహార్‌లో పండగలో

## విషాదం


వేర్వేరు ప్రాంతాల్లో నదిలో మునిగి 43మంది మృతి

**పాట్నా, నినాదం:** బీహార్‌లో జీవితపుత్రిక పండగ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పవిత్ర స్నానాల పేరుతో నదులు, చెరువుల్లో మునిగి 43 మంది మృతి చెందారు. 02

5న పిఎం కిసాన్

## నిధుల విడుదల

**న్యూఢిల్లీ, నినాదం:** కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. పీఎం కిసాన్ 18వ విడత నిధులను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించింది. కేంద్రం ఏటా ఒక్కో రైతుకు రూ. 6 వేల చొప్పున సాయమందిస్తోంది. 02




# రఘురాములకోట అందరికీ వాటా

**మొదటిపేజీ తరువాయి**

వేయించుకుని నేరుగా రఘురాముల కోట మిల్లుకు వెళుతున్నట్లు టెక్నికల్ ఆధారాలు సైతం నినాదం సేకరించింది. విషయం ఇంత స్పష్టంగా బహిర్గతమయినా అధికారులెవ్వరూ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవటం గమనార్హం.

## ఒదిలేస్తే సింగిల్, పట్టుకుంటే డబుల్..

కరీంనగర్ ఉమ్మడి జిల్లా మొత్తంలో కేవలం జగిత్యాలలోనే ఈ దందా కొనసాగటం వెనుక ఓ రహస్యం దాగిఉంది.అది సంభందిత శాఖకు చెందిన ఓ ద్వితీయ శ్రేణి అధికారి సహకారమేనని తెలిసింది. జరుగుతున్న తతంగంపై మీడియా రాసినపుడో,విజిలెన్స్ మొదలగు దాడుల సమయంలో మాత్రమే సదరు అధికారి వాల్తేరు వీరయ్యలా మారుతారు. సుమారు 2 వందలు ఆపై నిల్వలు పట్టుబడితే అందులో 20 లేదా 30 క్వింటాళ్ల బియ్యం మాత్రమే రికవరీ చూపుతాడు. మిగిలిన మొత్తంలో సగం బియ్యానికి వెల కట్టి ఆ డబ్బులు సైతం ఆయనే భోంచేస్తాడని అక్కడి బాహాటపు మాట. అడ్డుకోకుంటే వచ్చేది నెలసరి మామూళు రూ లక్షే అయితే, అడ్డుకుంటే పట్టుకున్న సరుకులోనూ సగం వాటా వస్తుంది ఈ లెక్కన సదరు అధికారికి సైతం ఈ దందా డబుల్ ధమాకా తెచ్చిపెడుతోందని స్పష్టమవుతోంది.ఈ మాయా మిల్లుకు ఇంత పెద్దమొత్తంలో రేషన్ బియ్యం తరలిస్తున్న గుంజపడుగు,రాజారాంపల్లి,ధర్మపురికి చెందిన గ్యాంగుల కథాకమామిషుపై 'నినాదం' తరువాతి కథనంలో..

# అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలు

తెలంగాణ ప్రభుత్వం శోధ కంపెనీకి ఇచ్చిన అమృత్ పథకం టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సుజన్ రెడ్డి ఈ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు. తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత కొంత కాలంగా.. తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ వెంటనే విచారణ చేపట్టి.. నిజాలను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధీనంలో ఉన్న పురపాలక శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారనేది ఆయన ప్రధాన ఆరోపణ. రేవంత్ కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కేటాయించారని కేటీఆర్ అన్నారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8 వేల 888 కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేతలతో పాటు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండిరచారు. ఈ అంశంపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, సృజన్... రేవంత్ రెడ్డికి సొంత బావమరిది కాదని, తనకు అల్లుడని చెప్పారు. సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదని వివరించారు.

# బీహార్‌లో లోకల్ పండగలో విషాదం

మరో ముగ్గురు గల్లంతయ్యారు. మృతుల్లో 37 మంది చిన్నారులు ఉన్నారు. ఈ సంఘటనలు బుధవారం 15 జిల్లాల్లో జరిగాయి. ఇప్పటివరకు మొత్తం 43 మృతదేహాలను వెలికి తీయగలిగామని, ఇంకా గాలింపు జరుగుతోందని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం వెల్లడిరచింది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. అప్పుడే ఎనిమిది కుటుంబాలకు ఎక్స్‌గ్రేష ియా పంపిణీ జరిగింది. తూర్పు, పశ్చిమ చంపారన్, నలందా, ఔరంగాబాద్, కైమూరు, బక్సర్, సివాన్, రోహతాస్, సరన్, పాట్నా, వైశాలి, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, గోపాల్ గంజ్, అర్వాల్ జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి.

# 5న పిఎం కిసాన్ నిధుల విడుదల

2018 డిసెంబర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించింది. డీబీటీ ద్వారా డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమవుతున్నాయి. ప్రతి నాలుగు నెలలకొకసారి రూ. 2 వేలచొప్పున మూడు వాయిదాలలో డబ్బు ఇస్తున్నారు. పీఎం కిసాన్ యోజన 16వ విడతలో 93 మిలియన్ల మంది రైతులు ఒక్కొక్కరు రూ.2 వేల వరకు లబ్ధిపొందారు. పీఎం కిసాన్‌కు అర్హత పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అంటున్నారు అధికారులు. ఇందుకోసం..

# దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై`పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

# చికిత్స పొందుతూ వైద్య విద్యార్థి మృతి

**ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు**

హైదరాబాద్ : చికిత్స పొందుతూ వైద్య విద్యార్థి మృతి చెందిన ఘటన హైదరాబాద్ కేపీహెచ్‌బీలో చోటు చేసుకుంది. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న వరుణ్‌తేజ్ (23) కడుపులో మంటగా ఉందని కేపీహెచ్‌బీ రోడ్ నెం.1లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. పరీక్షింఛిన వైద్యులు.. అపెండిసైటిస్‌గా గుర్తించారు. గురువారం ఉదయం శస్త్ర చికిత్స చేస్తుండగానే వరుణ్‌తేజ్ మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే చనిపోయాడని ఆరోపిస్తూ అతని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆసుపత్రికి వద్దకు చేరుకుని పరిస్థితి అదుపు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రసాభాస

దుబ్బాక : సిద్దిపేట జిల్లా దుబ్బాకలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, భాజపా ఎంపీ రఘునందన్‌రావు, భారాస ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. మంత్రితో పాటు శ్రీనివాస్‌రెడ్డి వేదికపైకి వెళ్లారు. ఆయన వేదికపై ఉండొద్దని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రొటోకాల్ పాటించాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్, భారాస కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. రసాభాస మధ్యే మంత్రి కొండా సురేఖ చెక్కులను పంపిణీ చేశారు.

# ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

**మొదటిపేజీ తరువాయి**

అప్పటి నుండి ఈ సంస్థ విద్య, వైద్య రంగాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ క్రమంలోనే నేడు రెనోవా హాస్పిటల్స్ తోడ్పాటుతో, దాతల సహకారంతో క్యాన్సర్ సెంటర్ స్థాపించి దుర్గాబాయి దేశముఖ్ కలను సాకారం చేయగలిగామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని ట్రస్ట్ కు చెందిన భవనాలకు మున్సిపల్ పన్ను మినహాయింపు, తెలుగు విశ్వవిద్యాలయ భవనం అప్పగింత, మహబూబ్ నగర్ లో స్పోర్ట్స్ స్కూల్ స్థాపనకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

**రెనోవా - నాణ్యమైన వైద్య సేవలకు చిరునామా**

రెనోవా గ్రూప్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ, రెనోవా హాస్పిటల్స్ నేడు అత్యాధునిక వైద్య సేవలతో ప్రజలకు చేరువవుతోందని, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో తమ అనుభవాన్ని ఉపయోగించి సమాజానికి మేలు చేయాలని తాము భావిస్తున్నామని అన్నారు. దుర్గాబాయి దేశముఖ్ రెనోవా కేన్సర్ సెంటర్ తమ గ్రూపులోని 10వ కేంద్రంగా, నగరంలో 4వ, దేశంలో 6వ క్యాన్సర్ సెంటర్ గా ప్రారంభం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా రెనోవా తన సేవలను మరింత విస్తృతం చేయనుందని, త్వరలో ఢిల్లీ, అలహాబాద్, భువనేశ్వర్ లలో కూడా కొత్త కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

**క్యాన్సర్ సెంటర్ - అత్యాధునిక సదుపాయాలు**

దుర్గాబాయి దేశముఖ్ హాస్పిటల్స్, రెనోవా గ్రూపుల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన ఈ కేంద్రంలో 20 కోట్ల విలువైన హాన్సిలాన్ ఇమేజ్ గైడెడ్ రేడియేషన్ మెషిన్, 8 కోట్ల విలువైన 4D పెట్ CT వంటి అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. దాతల సహకారంతో ఈ కేంద్రం కేవలం రెండేళ్లలోనే నిర్మాణం పూర్తయిందని డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దాతలకు, ఎల్లా గ్రూప్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రభుత్వ సహకారం - ఆరోగ్య తెలంగాణ లక్ష్యం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల కట్టుబడి ఉందని, ప్రతి జిల్లాలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర మహిళా సభ సేవా నిరతిని కొనియాడారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. క్యాన్సర్ వ్యాధి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ఈ కేంద్రం ద్వారా పేదలకు అత్యాధునిక చికిత్స అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలందరి ఆరోగ్య సమాచారాన్ని డిజిటలైజ్ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనుందని, ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ట్రస్ట్ చైర్మన్ చేసిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి దేశముఖ్ హాస్పిటల్స్ మాజీ అధ్యక్షురాలు లక్ష్మి, ఆంధ్ర మహిళా సభ ట్రస్టీ ఐ.వి.ఆర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను ఈ సందర్భంగా సత్కరించారు.




# శుద్ధి జలమా.. గరళమా..!



**మొదటిపేజీ తరువాయి**

జలాన్ని క్యాన్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల వాటిని తాగిన వారు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు జిల్లాలో వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

## జిల్లాలో కోట్లల్లో నీటి అమ్మకం..

జిల్లాలో వాటర్ ప్లాంట్ల ద్వారా జోరుగా నీటి వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో 75శాతం మంది వాటర్ ప్లాంట్లకు సంబంధించిన నీటినే తాగుతున్నారు. దీంతో వాటర్ ప్లాంట్లకు మరింత డిమాండ్ పెరిగింది. 20లీటర్ల క్యాన్ ధర ఇంటికి వస్తే రూ.15 నుంచి రూ.20 వరకు తీసుకుంటున్నారు సగటున వాటర్ ప్లాంట్ల ద్వారా రోజుకు లక్ష పైచిలుకు నీటి క్యాన్లు సరఫరా అవుతున్నాయి. ఈ లెక్కన ఒక్క రోజులోనే రూ.15 లక్షల వరకు నీటి వ్యాపారం సాగుతుంది. ఒకొ ఒక్క ప్లాంటు నిర్వాహకులు ప్రతి రోజు రూ.200 నుంచి రూ.250 క్యాన్ల వరకు అమ్ముతున్నారు. జిల్లాలో సుమారు వెయ్యి వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. నీటి ద్వారా నెలకు దాదాపు కోట్లకు పైగా నీటి వ్యాపారం సాగుతుంది. చల్లని తాగునీటి పేరిట 15లీటర్ల కూల్ క్యాన్కు రూ.50 వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు.

## మితిమీరిన రసాయనాలకు కలుపుతూ..

ఆధునిక యంత్రాల సహాయంతో బోరు నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్గా తయారు చేయాల్సి ఉంటుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేయాలి. క్లోరినేషన్ చేసిన నీటిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి, కార్బన్, మైక్రాన్ ఫిల్లర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉంటుంది. తరువాత మరో కాంపార్ట్మెంట్లోకి నీటిని పంపి అల్ట్రా వైలేట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా మార్చాల్సి ఉంటుంది. చివరి దశలో ఆక్సిజన్ పంపడం ద్వారా ఆక్సీకరణ జరిపే రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి. ఈ నీటిని వారం రోజులలోపు వినియోగించాలి. కానీ అందుకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు క్యాన్లలో బోరు నీటిని పట్టే వినియోగదారులకు అనుమానం రాకుండా రుచి కోసం మితిమీరిన రసాయనాలకు కలుపుతూ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. మిషన్ భగీరథ నీటిలో 150మినరల్స్ ఉంటే వాటర్ ప్లాంట్ నీటిలో 60మినరల్స్ మాత్రమే ఉంటాయి.

**పాకురు పట్టిన క్యాన్లు.. వాటిలోనే మినరల్ వాటర్**

జిల్లాలో నీళ్ల ప్లాంట్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్లాస్టిక్ క్యాన్లు, డబ్బాలను సక్రమంగా శుభ్రం చేయకుండానే వాటిలోనే నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అయినప్పటికీ దీని గురించి అడిగేవారు కరవయ్యారు.

## టీడీఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నారా..?

టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండానే నీళ్లను విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నీళ్లలో టీడీఎస్ 50 పీపీఎం కంటే తక్కువ 500 పీపీఎం కంటే ఎక్కువ ఉండకూడదనే నిబంధనలున్నాయి. ఇదిలా ఉంటే ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల నిర్వహణ తీరుపై పర్యవేక్షించిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పంచాయతీ, రెవెన్యూ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటికైనా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ లపై దృష్టి సారించాల్సి ఉంది.



# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కుంభకోణం

ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు.

# అధికారుల తప్పిదానికి సాక్ష్యం కాళేశ్వరం

హైదరాబాద్, నినాదం:

అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్రస్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

# మూసీ పరివాహకంలో అధికారుల సర్వే

**మొదటిపేజీ తరువాయి**

మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకు పైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరీవాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం సర్వే కొనసాగుతోంది. పునరావాసం తర్వాతే ఇళ్ళు కూల్చివేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదిని ఆక్రమణ నుంచి విడిపించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. మూసి రివర్ బెడ్‌లో 2,166 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే అత్యధికంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. మరోవైపు మూసీ నివాసితుల ప్రాంతాల్లో ఉదయం నుంచి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మూసీ బాధితుల వివరాలు సేకరించడానికి అధికారులు రంగంలోకి దిగగా.. నివాసులు అడ్డుకుంటున్నారు. గురువారం ఉదయం మూసీ రివర్ బెడ్‌లో 25 ప్రత్యేక సర్వే బృందాలు చేరుకున్నాయి. ఒక్కో టీమ్‌లో తహసీల్దార్‌తో పాటు ఐదుగురు ఆఫీసర్లు ఉన్నారు. రివర్ బెడ్‌లో మొత్తం 2,166 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. బఫర్ జోన్‌లో నిర్మాణాలకు ఇళ్ళతో పాటు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే పలు ప్రాంతాల్లో సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. దీంతో మూసీ నివాసితుల సర్వే అధికారులకు సవాల్‌గా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను అధికారులు మార్క్ చేస్తున్నారు. మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.



# మేడిపండు చందంగా చిత్రపరిశ్రమ !

సంపాదకీయం

చిత్ర పరిశ్రమ..అది దేశంలో ఏభాషలో అయినా కావచ్చు..ఆడవాళ్లను లొంగదీసుకోకుండా నడిచిన దాఖలాలు లేవు. చిత్రపరిశ్రమలోకి ఉత్సాహంగా వచ్చిన మగువలను మృగాళ్లు..వదలడం లేదు. అక్కడ విలువలు మృగ్యం. మగ పెత్తనమే ఎక్కువ. ఆడవాళ్లంటే నీచాతినీచంగా వ్యవహరిస్తున్న ఘటనలు ఎన్నో చూశాం. ఓ రకంగా సమాజంలో మగసామ్రాజ్యం ఎక్కడైనా ఉందంటే అది చిత్ర పరిశ్రమ అని చెప్పక తప్పదు. ఇటీవల మాలీవుడ్ అంటే..మళయాలంలో కాస్టికౌచింగ్ దుమారం రేపింది. కేరళలో జస్టిస్ హేమ కమిటీ నివేదిక తర్వాత ఒక్కసారిగా అగ్నిపర్వతం బద్దలయ్యింది. అక్కడ జరుగుతున్న దారుణాలు బయటపడ్డాయి. నీతి వాక్యాలు వల్లించే వారి బండారం బయటపడిరది. అమ్మ కమిటీకి మోహన్ లాల్ రాజీనామా చేశారు. వాడుకోవడం ...వదిలేయడం చిత్రపరిశ్రమలో షరామూమూలు అన్న ప్రచారం ఉండనే ఉంది. ఈ క్రమంలో వివిధ సినీ కమిటీల బాధ్యులు లైంగిక వేధింపుల, దాడుల ఆరోపణలని ఎదుర్కొని రాజీనామా చేశారు. కొంతమందిపై కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ చిత్ర పరిశ్రమలోని స్త్రీల పని పరిస్థితులు బాగుచెయ్యటానికి అనేక కొత్త సూచనలు చేస్తున్నారు. ప్రభుత్వం విధిలేని పరిస్థితిలో కార్యాచరణకు పూనుకుంది. ఇదే క్రమంలో నటీమణులు ఒక్కొక్కరుగా తమకు జరిగిన అనుభవాలను, బాధలను బయటపెడుతున్నారు. నిజానికి ఆడవాళ్లు ధైర్యం చేసి చిత్రపరిశ్రమలోకి రాకుంటే...విర్రవీగుతున్న మగాళ్లు ఏమవుతారు. ఆడవేశాలు కూడా వారే వేసుకుంటారా అన్నది ఆలోచన చేయాలి. స్త్రీలు భీష్మించుకుని చిత్రరంగంలోకి రాకుంటే ..డ్రామా కంపెనీల్లాగా చిత్రపరిశరమ దుర్గతిని ఎదుర్కోక తప్పదు. నీతి వాక్యాలు వల్లిచే హీరోలు, నిర్మాతలు, దర్శకులు దీనిపై ఆలోచన చేయాలి. చిత్రపరిశ్రమను ఆదర్శం గా నిలపడానికి కృషి చేయాలి. పని స్థలాల్లో స్త్రీల లైంగిక వేధింపుల గురించి తెలుగు సమాజాల్లో జరుగుతున్న చర్చ దేశంలో ఇతర చోట్ల జరుగుతున్న చర్చలకి పూర్తి వ్యతిరేకంగా ఉంది. బెంగాల్ లో ఆర్‌జి కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటన తర్వాత ఆ రాష్ట్రంలో హింసా సంస్కృతి గురించే కాకుండా, పని స్థలాల్లో లైంగిక వేధింపులు, దాడుల్ని సమర్థించే సంస్కృతి గురించి అందరూ మాట్లాడుతున్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎంతోమంది వాదిస్తున్నారు. అయితే ఎన్ని ఘటనలు జరుగుతున్న..కుక్కతోక వంకర అన్న చందంగా మన దగ్గర మాత్రం ఇలాంటి చర్చలు జరగటం లేదు. పరిశ్రమలో ఆడవాళ్ళ పని పరిస్థితుల గురించి అస్సలు ఎవ్వరూ మాట్లాడటంట్లేదు. వారిని తోటివారుగా గౌరవించడం లేదు. ఇలా తమిళనాడు, బాలీవుడ్, ఒక్కటేమిటి అన్ని భాషల్లోనూ చిత్రపరిశ్రమలోకి రావాలనుకున్న...వచ్చిన మహిళలు వివక్షను, వేధింపులను ఎదుర్కొంటున్నారు. నిజానికి పని ప్రదేశాల్లో అన్ని చోట్లా ఇదే దుస్థితి ఉంది. కాకపోతే చిత్రపరిశ్రమలో కాస్తా ఎక్కువగా ఉంటుందని చర్చించుకోవాల్సి వస్తోంది. తెలుగు సినిమా పరిశ్రమలో పేరున్న డాన్స్ మాస్టర్ జానీ మీద అతని అసిస్టెంట్ దాఖలు చేసిన లైంగిక వేధింపులు, దాడికి సంబంధించిన ఫిర్యాదు గురించిన చర్చ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో వందలాది మందిని కదిలించింది. అయ్యో జానీ మాస్టార్ అంటూ నీతులు వల్లిస్తున్నారు. ఆ అమ్మాయి సొంతంగా బతుకీడుద్దామనుకుంటున్న తరుణంలో కూడా వేధింపులకు పాల్పడ్డ జానీ తీరును ఖచ్చితంగా ఎండగట్టాల్సిందే. ఆమె ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే ..ఎందుకు ఫిర్యాదు చేసింది..ఇన్నాళ్లూ ఇష్టంతోనే అతడితో ఉంది కదా? ఆమెను ఎవరు వాడుకుంటున్నారు. అతని పట్ల అసూయతోనే ఈ ఫిర్యాదు చేయించారు అంటూ నస పెడుతున్న వారు నిజాలు ఆలోచన చేయాలి. ఇటువంటి వాదనలతో నిజాలను పక్కదారి పట్టించలేరు. సోషల్ మీడియా ఇదే వాస్తవమన్న అభిప్రాయాన్ని కలుగ చేస్తోంది. తెలుగు సినిమా పెద్దలు కూడా నేరం రుజువయితేనే అతని మీద చర్యలు తీసుకోవాలి అంటూ ఆయనకి పరోక్షంగా మద్దతు కూడగడుతున్నారు. జానీ మాస్టర్ అలా చేయడని కొందరు వంతపాడుతున్నారు. ఎవరు ఎలాంటి వారన్నది ఇలా ఆరోపణలు యటకు వచ్చినప్పుడే కదా తెలిసేది. 2018లో శ్రీరెడ్డి, ఇతర కళాకారులు తెలుగు సినీ పరిశ్రమలోని పురుషాధిపత్య సంస్కృతినీ, లైంగిక దాడీనీ తమ నిరసనల ద్వారా అందరి ముందుకీ తెచ్చారు. అప్పుడు ఆమెను వెక్కిరించినవారు, ఈసడిరచుకున్న వారే ఎక్కువ. డ్రగ్స్‌తో పట్టుబడ్డప్పుడు కూడా ఇలాగే వాదిస్తున్నారు. కానీ నిజాలను ఒపపుకోరు. తమకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని బతుకుతున్నారు. దాని జోలకి ఎవరూ రావద్దని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఉన్న పరిస్థితి ప్రకారం కొత్తవాళ్ళకి పని చేసే అవకాశం రావాలన్నా, లేక అసోసియేషన్ కార్డు పొందాలన్నా కోఆర్డినేటర్లపైనా, పైనున్న మగ మాస్టార్లపైనా ఆధార పడాలి. వారికి లొంగి ఉంటేనే అసలు పనిచేసే అవకాశాలు వస్తాయి. పరిశ్రమ వారి మాటే వింటుంది. అందుకే జానీమాస్టర్ లాంటి వారు దీనిని అలుసుగా తీసుకుని లొంగగదీసుకుంటున్నారని అర్థం అవుతోంది. తనకంటే 20ఏళ్ళు చిన్నదైన అమ్మాయి, అదీ మైనారిటీ తీరని వయసులో ఉన్న అమ్మాయి పట్ల ఓ మాస్టర్ వ్యవహరించిన తీరుపైన చర్చించాలి. పరిశ్రమలో నిలబడడానికి వచ్చిన జూనియర్‌ను ప్రోత్సహించాల్సింది పోయి..బ్లాక్‌మెయిల్ చేసి కామవాంఛ తీర్చుకునే దగుల్బాజీలను ఎండగట్టాల్సిందే. సినిమా పరిశ్రమలో అత్యధిక శాతం తనకి మద్దతు ఇవ్వదని, వ్యతిరేకంగా మాట్లాడతారని తెలిసి కూడా ఆమె ఫిర్యాదుకు వచ్చిందంటే జానీ మాస్టర్ ఆమెను ఎంత తీవ్రంగా నియంత్రిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆమెతో పాటు పని చేసే డాన్సర్లు, ఇతర సంఘాల్లో ఉండే అనేక మంది స్త్రీలు, ఇంకా చెప్పాలంటే పరిశ్రమలో దాదాపు అందరు స్త్రీలు కూడా ఇటువంటి పరిస్థితిలోనే ఉన్నారని మనం అనుకోవచ్చు. వాళ్ళు చెయ్యలేని ధైర్యం ఆమె చేసినందుకు అభినందించాలి. మాలీవుడ్ లాగా టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ లాంటిది రావాలేమో. అలాంటి పరిస్థితి తెచ్చుకునే దాకా తెలుగు పరిశ్రమ రాకుండా ఉంటే మంచిది. పరిశ్రమలో ఉన్న సినీ దిగ్గజాలు ఈ దుస్థితిపై చర్చించాలి. పరిశ్రమ గౌరవాన్ని కాపాడాలి. తమకు చెడ్డపేరు రాకుండా చూసుకోవాలి. నిజానికి చెప్పాలంటే ఇలాంటి దుస్థితి అన్ని పరిశ్రమల్లో ఉంది. ఎక్కడ ఉన్నా దానిని ఎదరించాల్సిందే. నిలదీయాల్సిందే. సమర్థించే వారిని నిగ్గదీయాల్సిందే. అప్పుడే భయం అన్నది పుట్టుకుని వస్తుంది.

## హైడ్రా దూకుడుతో నేతల
# ఉలికిపాటు



### చర్యలు అడ్డుకుంటామంటూ హెచ్చరికలు
### బిజెపి, బిఆర్ఎస్ తీరుపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్ :
అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా పేరు చెబితేనే రాజకీయ నాయకులకు కూడా కంటిమీద కునుకు పట్టడం లేదు. కెసిఆర్ హయాంలో అక్రమాలను కూల్చేస్తామని హడావిడి చేశారు. అప్పుడే ఎన్ కన్వెన్షన్, అయ్యప్ప సొసైటీలపై పడ్డారు. కానీ తరవాత ఏదో మతలబు జరిగింది. ఆగిపోయారు. ఇప్పుడు వారే అంటే కెసిఆర్ తనయుడు, అనుయాయులు మైడ్రా చర్యలను కూల్చేస్తున్నారు. ఒకడు చెరువులోనే బిల్డింగ్ కట్టుకుంటే వదిలేయాలా అన్నది ఇప్పుడీ పెద్దమనుషులు చెప్పాలి. హైడ్రా తరహా చర్యలు తీసుకోవాలని సర్వత్రా ఇప్పుడు డిమాండ్ వస్తోంది. కానీ కెటిఆర్, ఈటెల రాజేందర్, లాంటి వారు మాత్రం హైడ్రాపై విమర్శలు గుప్పిస్తున్నారు. అంటే అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని అనుకోవాలి. ఇప్పటికే తెలంగాణ కేబినెట్ హైడ్రాకు చట్టబద్ధతకల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.. మిషన్ మూసీ ప్రక్షాళనలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా హైడ్రాలో కొత్తగా 169 సిబ్బందిని కేటాయించారు. డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాచ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఇన్‌స్పెక్టర్లు, 16 మంది ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫై ర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు సహా సైంటిస్ట్, తహసీల్దార్లు, సర్వేయర్ ,ఫారెస్ట్ ఆఫీసర్‌తో హైడ్రా మరింత బలోపేతమైంది. తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా.. ఇప్పుడు మరింత బలోపేతం అవుతుంది. చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు. అయితే, ఆక్రమణలను తొలగించడం మంచిదే.. కానీ సంపన్నుల విషయంలో ఒకలా.. నిరుపేదల విషయంలా మరోలా వ్యవహరిస్తున్నారని విపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తున్నార న్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా వుంటుందన్నారు. అవసరమైతే బుల్డోజర్‌కు అడ్డుగా తాము నిలబడుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా లీగల్ ఎయిడ్ అందిస్తామన్నారు. హైడ్రా ముసుగులో పేదలపై దుర్మార్గపు చర్యలను ఆపాలని బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. లేదంటే ఉద్యమం తరహాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు తప్పుల చిట్టాను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈటల చెప్పారు. హైడ్రా యాక్టివిటీ హద్దుల్లో ఉండాలంటున్నాయి విపక్షాలు .పర్యావరణ పరిరక్షణెళి లక్ష్యం.. చెరువులు, నాలాలపై కబ్జాలను తొలగించడమే మార్గం అంటూ హైడ్రాను ప్రభుత్వం మాత్రం మరింత బలోపేతం చేస్తున్నది. సవాళ్లు `ప్రతిసవాళ్లతో బుల్డోజర్ పాలిటిక్స్ మరింతగా హీటెక్కుతున్నాయి. అయితే మంచిని మంచిగా స్వాగతించాలి. అప్పుడే విపక్ష రాజకీయాలను ప్రజలు కూడా స్వాగతిస్తారు.

# తిరుమలపై రాజకీయ ఆజ్యం పోస్తున్న పార్టీలు

### కల్తీ నెయ్యిపై డ్రామాలు కట్టిపెట్టాలి



విజయవాడ:

తిరుమల లడ్డూ వ్యవహారంతో రాజకీయాల్లో కూడా కుదుపు వస్తోంది. పరస్పర విమర్శలు దుమ్మెత్తి పోసుకోవడాలు సాగుతున్నాయి. నిజంగానే తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం జరిగితే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పక్కకు పోయింది. పాపపరిహారార్థం అంటూ... పూజలు సాగుతున్నాయి. నెయ్యిని సరఫరా చేసిన వారిని దోషిగా నిలబెట్టాలి. తమ హయాంలో జరిగిన దానికి జగన్ సర్కార్ తలదించుకోవాలి. కానీ భూమన కరుణాకర్ రెడ్డి కొండపైకి వెళ్ళి ప్రమాణం చేశారు. ఇప్పుడు జగన్ కూడా తిరుమల వెళతారట. వైకాపా వాళ్లంతా గుళ్లల్లో పూజలు చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే అధికార పార్టీ వారు కూడా ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు. ప్రత్యర్థి పార్టీ చేసిన తప్పులకు పరిహారం, ప్రాయశ్చిత్తం తామే చేస్తామంటున్నాయి. ఏపీలో ఉన్న రాజకీయ పార్టీలు ఇప్పుడు పరస్పర విమర్శలతో అసలు విషయాన్ని పక్కదోవ పట్టించాయి. నిజానికి తిరుమల పవిత్రతపై చర్చించాలి. ఏం చేస్తే దానిని కాపాడుకోగలమో చెప్పాలి. వైసిపి చేసిన తప్పులకు జనసేనాని దుర్గగుడిలో మెట్లు కడిగారు. ఇదో రకమైన ప్రాయశ్చిత్తంగా చూడాలి. టిడిపి అన్యాయాలు చేసిందని వైసిపి, జగన్ పరిహారాలు, పూజలు చేస్తున్నారు. జగన్ హయాంలో టీటీడీ తయారు చేసే లడ్డు ప్రసాదంలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణ చాలా తీవ్రంగా ప్రజల్లో పాకిపోయింది. ఎందుకంటే ఈ ఆరోపణ చేసింది స్వయంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం, నివేదికల్లో కల్తీ జరిగిందని రావడంతో వార్తలు ప్రజలను గాయపరిచాయి. దీనిపై ఒకవైపు దర్యాప్తు జరుగుతుందని సీఎం చెబుతున్నారు. ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ మాత్రం తిరుమల పట్ల ఘోర అపచారం జరిగిపోయిందని అందుకనే తాను ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నానని ప్రకటించారు. గత కొన్ని రోజులుగా ఆ దీక్ష అవతారంలోనే ఆయన కనిపిస్తున్నారు. ఆయన్ను చూసిన మిగిలిన కూటమి నేతలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆ తరహా దీక్షలు మొదలుపెట్టారు. వైకాపా చేసిన పాపాలకు అధికారంలో ఉన్న మరో పార్టీ ప్రాయశ్చిత్తం చేసుకోవడం చూస్తున్నాం. నిజానికి జగన్మోహన్ రెడ్డి హయాంలో తిరుమలలో చాలా అపవిత్రాలు జరిగాయి, లడ్డూలలో సైతం జంతు కొవ్వు కలిసిందని ఇప్పుడు తేలింది. నెయ్యిన తక్కువ ధరకు కొనడంతోనే దాని కల్తీకి బీజం వేసామని అనుకోవాలి. దీనిపై వివరణ ఇవ్వాల్సిన మాజీ ఇవో ధర్మారెడ్డి పత్తాకు లేరు. నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణాలు చేసి నా తప్పేమీ లేదని వాపోయారు. కానీ నిజాలు వెలికి తీయడానికి వీరు ఎక్కడా పూనుకోలేదు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఎదురుదాడి రాజకీయం ప్రారంభించారు. ప్రజల విశ్వాసాలు దెబ్బతిన్న క్రమంలో వాటిని సర్దుకునేలా చేయడం లేదు. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందంటూ టిడిపి దుష్ప్రచారం చేస్తోందని ఇంత పెద్ద అబద్ధం చెప్పినం దుకు పరిహారంగా వైసిపి నేతలు రాష్ట్రవ్యాప్తంగా పూజల జరపాలని జగన్ ఆదేశించడం హాస్యాస్పదం కాక మరోటి కాదు. ఈనెల 28న తిరుమల వెళ్లి పూజలు చేస్తానని కూడా జగన్ ప్రకటించారు. ఇలా ప్రాయశ్చిత్త దీక్షలు,పూజలు చేయడం వల్ల నెయ్యి కల్తీ వ్యవహారం ఆగిపోదు. పాపాలకు పరిహారం చేయడాలు, ప్రాయశ్చిత్త దీక్షలు పాటించడాలు ధార్మిక సంస్థలకు, ఆధ్యాత్మికవేత్తలకు సరిపోతాయి. రాజ్యాంగబద్ధంగా పాలన అందించడానికో లేక ప్రజాస్వామ్య రక్షణకు అండగా ప్రతిపక్ష పాత్ర పోషించడా నికో ఏర్పడిన రాజకీయ పార్టీలు తమ నిజాయితీ నిరూపించుకోవాలి. ఈ తరహా డ్రామాలు మానుకోవాలి. నెయ్యి కల్తీ సహా మరే ఇతర ఆచారాల్లో ఎవరైనా తప్పు చేస్తే సరైన విధంగా దర్యాప్తు జరిపి చట్టపరంగా శిక్షపడేలా చేయాలి. జగన్ కూడా ఇదే డిమాండ్ చేసివుంటే ఆయనపై గౌరవం పెరిగేది. కానీ అలాచయకుండా రాజకీయ ఆజ్యం పోస్తున్నారు.

### శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం : అప్రాయశ్చిత్తంగా తిరుమలకు మాధవీలత

**హైదరాబాద్ :** లియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంపై తెలంగాణ బీజేపీ మహిళా నేత, ఫైర్ బ్రాండ్ మాధవీలత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. హిందువులు పవిత్రంగా స్వీకరించే శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వాడారంటే అది అత్యాచారం కిందకే వస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా వెంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా తిరుమలకు వెళ్లాలని ఆమె నిర్ణయించారు. అందులో భాగంగానే సహచర భక్త బృందంతో కలిసి మాధవీలత తిరుమలకు బయలుదేరారు. వందేభారత్ రైలులో బీజేపీ మహిళా నేత తిరుమలకు పయనమయ్యారు. వేంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా నడక మార్గంలో తిరుమలకు చేరుకుని స్వామివారిని బీజేపీ నేత దర్శించుకోనున్నారు. సహచర భక్త బృందంతో కలిసి ఆ గోవిందుడి నామం జపిస్తూ.. శ్రీనివాసుడి పాటలు పాడుతూ వందేభారత్‌తో రైలులో మాధవీలత తిరుమలకు బయలుదేరారు. మరోవైపు.. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనను ప్రతీఒక్కరూ వ్యతిరేకిస్తున్న పరిస్థితి. తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర ప్రకంపనలు రేపింది.

## మహారాష్ట్రలో
# భారీ వర్షాలు

### ప్రధాని పుణె పర్యటన రద్దు

ముంబై :
మహారాష్ట్రలో వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ముంబయి సహా పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైన వేళ శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో ప్రధాని మోడి పుణె పర్యటన రద్దయింది. ఇప్పటికే మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ఇచ్చింది. ప్రధాని ఈ రోజు పూణెళికు చేరుకుని అక్కడ రూ. 22 వేల 900 కోట్ల విలువైన పథకాలను ప్రారంభించి, శంకుస్థాపన చేయాల్సింది. దీంతో పాటు పుణె వాసులకు మెట్రో సర్వీస్ ప్రారంభం కావల్సి ఉంది. స్వర్‌గేట్‌ను డిస్టిక్ట్ కోర్ట్‌ను కలిపే భూగర్భ మెట్రోను ప్రధాని మోడి ప్రారంభించాలని ప్లాన్ చేసుకున్నారు. దీంతో పాటు భిడే వాడాలో మరిన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించాల్సి ఉంది. పీఎం మోడీ పర్యటన కోసం, పూణెళి పరిపాలన నుండి ఒక ఉత్తర్వు జారీ చేయబడిరది. నది వైపు ప్రాంతం, భిడే వంతెనను పార్కింగ్ కోసం సేకరించారు. దీని కారణంగా ప్రజలు భారీ ట్రాఫిక్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పుణెలో ప్రధానమంత్రి మోడీ పర్యటన రద్దయింది. ఇకపోతే ముంబైలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వానతో ముంబై అతలాకుతలం అయ్యింది. బుధవారం నుంచి గురువారం తెల్లవారుజాము వరకు వర్షం దంచికొట్టింది. ఈ నేపథ్యంలో గురువారం పుణె, ముంబైలోని విద్యాసంస్థలకు సెలవు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ముంబైలోని పలు లోతట్టు ప్రాంతాలను భారీ వరదలు ముంచెత్తాయి. రోడ్లు రహదారులు జలయమయ్యాయి. దీంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది.
భారీ వర్షాల కారణంగా ముంబ్రా బైపాస్ వద్ద రాత్రి 11.30 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్‌కు జామ్ అయ్యింది. అగ్నిమాపక అధికారి స్వప్నిల్ సర్నోబత్ మాట్లాడుతూ.. దాదాపు 3 గంటలపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడిరదని, ఈ సమయంలో ట్రాఫిక్ విభాగం కూడా ట్రాఫిక్‌ను ఒకవైపు నుంచి నియంత్రించిందని, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని.. రోడ్డుపై రాళ్లను జేసీబీతో తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేసినట్లు తెలిపారు. ఇక, పలు చోట్ల రైలు పట్టాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో సబర్బన్ రైళ్లను నిలిపివేశారు. అలాగే, పలు విమానాల దారి మళ్లించారు.

# ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై ఆరా

### తిరుమల వ్యవహారంతో అప్రమత్తం అయిన తెలంగాణ

విజయ నెయ్యినే వాడాలని దేవాదాయ శాఖ ఆదేశాలు

హైదరాబాద్ : తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖఅప్రమత్తం అయ్యింది. రాష్ట్రంలో పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని టెంపుల్స్‌లో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని దేవాదాయశాఖ ఆదేశాలు జారీచేసింది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేపట్టాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్ లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారుచేస్తున్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, హనుమకొండ భద్రకాళి ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు అధికారులు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లిలోని ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్?డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని వినియోగించడం జరుగుతుంది. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. కాగా.. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిరచారు. వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తిరుమలలో కల్తీ నెయ్యి వాడకం, తిరుమలలో అపచారాలు జరిగాయని, అధికార దుర్వినియోగం జరిగిందని తదితర ఆరోపణలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థను( సిట్ ) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## గణేష్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్‌లో 1.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నాలా బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, పార్టీ నేతలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని నాలాలను ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాలాల అభివృద్ధి ద్వారా కాలనీలలో నీరు నిల్వ ఉండకుండా ముంపు తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిశోర్ చారి, యేసు, ఆంజనేయులు, రమణారెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, బొడ్డు వెంకటేశ్వర్ రావు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.నర్సింహా రెడ్డి, సెక్రటరీ మురళీ గౌడ్, సభ్యులు, పి.దుర్గా రావు, సి.లింగం యాదవ్, చంద్రమౌళి, సుదర్శన్, భాస్కర్ గౌడ్, సభ్యులు యాదగిరి బాపు, లక్ష్మణ్ బిన్నీ, జి.మల్లేష్, బాంబే శ్రీను, వనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ ప్రగతి

- మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్, సెప్టెంబర్ 26:నినాదం న్యూస్,**
బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ ప్రగతి చెందిందని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ శాంతినగర్ కాలనీలో మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో గురువారం భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో జవహర్ నగర్ లోని ప్రతి డివిజన్ లో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్నబాల్ రాజ్, నాగభూషణం, మిట్టుయాదవ్, గోపాల్ రెడ్డి, ఉదయసింహా, వెంకటలక్ష్మి, సరోజ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి



**శంషాబాద్ గురువారం 26 (నినాదం న్యూస్)**
ఎం.ఎస్.పి జాతీయ నాయకులు మద్దిలేటి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సిద్ధాంతి గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని వై కుమార్ ఆధ్వర్యంలో రజక సంఘం సభ్యులు రాజకీయాలకతీతంగా చాకలి ఐలమ్మ నివాళి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ, రాష్ట్ర నాయకుడు కొత్తూరు రమేష్, రత్నం, తదితరులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా : మేయర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

## ఆరోగ్య భద్రతనిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
ఆరోగ్య భద్రతను ఇచ్చేది ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129- సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన ఆర్.లక్ష్మి భర్త ఆర్. గణేష్ (2 లక్షల రూపాయలు) 132 జీడిమెట్ల డివిజన్ వెంకన్న



హిల్స్ కు చెందిన పద్మావతి భర్త ఎం. వెంకటేశ్వర్లు (2 లక్షల రూపాయలు)130- సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన పి. నరసింహ రాజు తండ్రి పి. సత్యనారాయణ రాజు (3 లక్షల రూపాయలు) లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు 7 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆరోగ్య చికిత్స కోసం ఎదురుచూసే నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆరోగ్య భద్రతనిచ్చేది ఆపద్బాంధువు అని అర్హులైన వారు ముఖ్యమంత్రి సహాయానికి పథకం సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# వెట్టి చాకిరీని ఎదురించిన వీరనారి ఐలమ్మ

### అటవీదేవాదాయ ,ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్ )**
నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడింద న్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయ డానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మహిళా లోకానికి స్ఫూర్తి ఐలమ్మ

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**జవహర్ నగర్ సెప్టెంబర్ 26: నినాదం న్యూస్**



మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ అని జవహర్ నగర్ మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ నాగరాణి వెంకటేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రజకులు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

### సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26( నినాదం న్యూస్)**
భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మెదక్ బాబు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ,జిల్లా రజక సంఘాల నాయకులు తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చాకలి ఐలమ్మ బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నాగరాజుగౌడ్ రజక సంఘం సభ్యులు సంబంధిత ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

### దొరల గుండెల్లో బడబాగ్ని ఐలమ్మ: డిఆర్ఓ సంగీత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):**
దొరల చాకలి ఐలమ్మ ఓ బడబాగ్ని అని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.సునీల్, బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సి.మల్లేష్ పెండ్యాల, ఉమేష్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బి.నరసింహ, అల్మాస్ గూడ అధ్యక్షులు జి నాగేష్, అల్మాస్ గూడ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, అల్మాస్ గూడ ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, దిల్సుఖ్ నగర్ కమిటీ అధ్యక్షుడు నవీన్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సమానత్వం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

- మహనీయుల స్ఫూర్తితో రేవంత్ రెడ్డి పాలన
- నీలం మధు ముదిరాజ్



**మెదక్ సెప్టెంబర్ 26నినాదం :**
వెట్టిచాకిరి చేతులతో బంధుక్ లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహనీయుల త్యాగఫలంతో ఆశయాల కనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తురని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్,ఆంజనేయులు,నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ,చాకలి బాబు,నర్సింలు,యాదయ్య, కిషోర్,గోపాల్, రజక సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

### వీర మహిళ... చాకలి ఐలమ్మ : మాజీ మేయర్ మేకల కావ్య


**జవహర్ నగర్, సెప్టెంబర్ 26: నినాదం న్యూస్,**
నిజాం నిరంకుశత్వంపై పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ అని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లక్ష్మీనర్సింహస్వామికాలనీలో మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. అనంతరం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో** బీజేఆర్ నగర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, వినయకుమార్, శ్రీనివాస్, నాగరాజు, బాల్రం, రాజశేఖర్, కానుగంటి మహేందర్ యాదవ్, బూడిద వెంకటేష్, ప్రసాద్, కేకేచారి, బాలస్వామి, నర్సింహా పాల్గొన్నారు.

### ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ : కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్

**జవహర్ నగర్ సెప్టెంబర్ 26 : నినాదం న్యూస్,**
మహిళా చైతన్యం, ఆత్మగౌరవానికి ఐలమ్మ ప్రతీకని మూడవ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ డివిజన్ కార్పొరేటర్ బల్లిరోజా శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మైలారం జనార్ధన్,శాగంటి వెంకటేష్, చీమల కొండూరు యాదగిరి, పొలాస కిరణ్ కుమార్, సిద్దయ్య, పతంగి సిద్ధులు, మూల సోమయ్య, మారయ్య, గిరి, మిడిదొడ్డి వెంకటేష్, క్రాంతి కుమార్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.









## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి : ఎంపీ ఈటెల

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
యువత రక్తదానం చేసి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు నిలిపి ప్రాణదాతలుగా నిలవాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ దేశ ఔన్నత్యమును కాపాడుటకు యువత పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. యువత క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ యువత జీవితంలో ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా స్వశక్తితో, స్వయంకృషితో ముందుకు సాగుతూ మరో



పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బిజెపి స్టేట్ సెక్రెటరీ కొల్లి మాధవి, జిల్లా జనరల్ సెక్రెటరీ గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, బాచుపల్లి కార్పొరేటర్ సుబ్బారావు, బాచుపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ప్రసాద్ రాజు, మహిళా మోర్చా నాయకురాలు భార్గవి, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు దినేష్, జనరల్ సెక్రటరీ అశోక్ నాయక్, విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు రిక్షా బహూకరణ



**అందజేసిన బిఆర్ఎస్ నేత పివి భాస్కర్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో పారిశుధ్య కార్మికులకు చెత్తను తరలించుటకు రిక్షా లేకపోవడం వల్ల వారి ఇబ్బందులు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు పివీ భాస్కర్ రెడ్డి తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన రిక్షాను కాలనీ పెద్దల సమక్షంలో గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా పివి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని, ప్రజలు ఆరోగ్యంగా జీవించుటకు కావలసిన విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బ రంగారావు, బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, తెలుగుదేశం నాయకులు సుంకవెల్లి వీరబాబు, ఎస్సార్ నాయక్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బొబ్బ ప్రసాద్, ఆలూరి వెంకట శేషయ్య, కాలనీ మాజీ ట్రెజరర్ అడిసుమల్లి అజయ్,కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్సార్ నాయక్ నగర్ పూర్ణచంద్రగుప్త, మహేందర్ రెడ్డి, రాజా రెడ్డి, అవుల శ్రీనివాస్, వెంకటేష్, సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు గురువారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామనీ ఆయన భరోసా ఇచ్చారు.



## లింక్ రోడ్ల అభివృద్ధితో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి - భౌరం పేట్ రహదారి లో 60 లక్షల రూపాయల ఎమ్మెల్యే సీడీపీ నిధులతో నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. రోడ్ల అభివృద్ధి ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి జరుగుంద న్నారు. అనంతరం ఎమ్మెల్యే ను వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మా రావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, భరత్, సత్యనారాయణ, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు సగ్గిడి శ్రీను, మైసిగారి శ్రీకాంత్, సగ్గిడి పద్మా రావు, బాలరాజు యాదవ్, శ్యామ్, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మీనా రావు, సురేందర్ రెడ్డి, దశరథ్, దుర్గారావు, పరుశురాం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## డాడీస్ రోడ్ సేఫ్టీ క్యుఆర్ డెకలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "డాడీస్ రోడ్ సేఫ్టీ" క్యుఆర్ డెకాల్‌ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో మన వారిని అలర్ట్ చేస్తూ సమీపంలోని పోలీస్ స్టేషన్, స్థానిక హాస్పిటల్స్ కు ప్రమాద సమాచారం అందించడంతో పాటు వాహన చోరీలను నివారించడానికి ఇలాంటి యాప్ లు ఎంతగానో ఉపయోగపడతాయనీ వివరించారు.

## ప్రతి మొక్కనూ రక్షించాలి : మంత్రి కొండా



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26(ప నినాదం న్యూస్)**
వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనమహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు. పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు, నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి, ఎంఎల్సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

- బిజెపి పార్టీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగల నారాయణ



**కోదాడ ( అనంతగిరి), సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని బిజెపి కోరాద అసెంబ్లీ కన్వీకనర్ కనగల నారాయణ డిమాండ్ చేశారు. కొంతమంది బాధితులకు మాత్రమే నష్టపరిహారం అందడంపై గోండ్రియాల గ్రామ బిజెపి నాయకులు జల్లా నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కనగల నారాయణ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి గురువారం అనంతగిరి తహసిల్దార్ హిమబిందుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనగాల నారాయణ మాట్లాడుతూ అనంతగిరి మండలంలోని గోండ్రియాల,కిష్టాపురం,చనుపల్లి గ్రామాలలో వరద నీరు పోటెత్తడంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితుల కుటుంబాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందించి వారికి నష్టపరిహారం చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టింది.కానీ ఈ నష్టపరిహారం వరద బాధితులకు పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. ఏ విధంగా సర్వే నిర్వహించారో అర్థం కావడం లేదన్నారు. అధికార పార్టీ ఓ వర్గం నాయకులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని,ప్రభుత్వం పునరాలోచించి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి నిరాశ్రయులైన నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల సూర్యాపేట జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు,బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు జల్లా నరసింహారావు,జల్లా జనార్ధన్ రావు,బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## జినిక్ సీడ్స్ ఇండియా పంట దిగుబడిపై అవగాహన



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్** మండల పరిధిలోని మర్కోడు గ్రామ పరిధిలో గల జిన్నెలగూడెం గ్రామంలోని కొమరం రఘు అనే రైతు సింహరకం (1134) మక్కల పంటను గురువారం పరిశీలించారు. మొక్కజొన్న పంట వద్ద జీనేక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి పంట దిగుబడి పై 500 మంది రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. హైబ్రిడ్ మొక్కజొన్న కంకులు పొడవుగా బలమైన గింజలతో ఉన్నాయని దీనివల్ల అధిక దిగుబడి వచ్చిందని ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు.కష్టపడి సాగు చేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే రైతులకు అసలైన ఆనందం లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాన్యం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం గ్రామీణ రైతులతోపాటుగా డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు లభించిందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి, అనుమోల వెంకటేశ్వరావు, రణం నారాయణ, తాళ్లపల్లి నాగేష్, బూర్గ రాంబాబు, తాటికొండ వెంకట్ చారి, వెలిశాల కార్తీక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, పాయం సత్యనారాయణ, రాకేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సిని ప్రకటించాలి : యుటిఎఫ్



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్** ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేసి టీజీ రెండో పిఆర్సి ని 50% వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టీచర్స్ సర్దుబాటు జీవో 25ను రద్దుచేసి టీచర్స్ ట్రాన్స్ఫర్స్ లో వచ్చినటువంటి టీచర్స్ అందరినీ బదిలీ చేసి నూతన డిఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు. ప్రతి ప్రైమరీ పాఠశాలకి ఒక్కరు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి 40 మందికి పైగా ఉన్న విద్యార్థుల చోట ముగ్గురు ఆ తర్వాత ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయులు ఉండేలాగా గైడ్లెన్స్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా సీనియర్ ఉపాధ్యాయులు జితేందర్ రావు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.సురేష్, బి.నాగేశ్వరరావు, బి.బొజ్జ సమ్మక్క, నాగు, చందరావు, ఈశ్వరి, రాము, కృష్ణమూర్తి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా వేదిక కార్యక్రమం

**కోదాడ, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో సుష్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ అనంతగిరి మండలంములో 01.04.2023 నుండి 31.03.2024 వరకు జరిగిన పనుల పై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ బృందాలు తేదీ. 19.09.2024 నుండి 26.09.2024 వరకు తనిఖి నిర్వహించి తుది నివేదిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వదికలో సమర్పిస్తారు. ఈ కార్యక్రమమునకు అధికారులు, ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధిహామి కూలీలు, సకాలంలో హాజరై ప్రజా వేదికను విజయవంతము చేయగలరని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ముస్లిం సోదరులు ఘన సన్మానం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న షేక్ మహామూద్ పాషాను ఆళ్లపల్లి ముస్లిం సోదరులు మండల కేంద్రంలో గురువారం పట్టు శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాష అకుంఠిత దీక్ష రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కారణమని, ఇలా ఇంకెన్నో అవార్డులు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం అలాగే ప్రకృతిపై ప్రేమ ఆయన సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎంపి వైద్యులు మొహమ్మద్ నయీమ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అత హర్, ఆర్.ఎం.పి మొహమ్మద్ ఖాలిద్, సయ్యద్ సాబీర్,ఎమ్ డి ముజహార్, షేక్ ఖదీర్, షేక్ ఇమ్రాన్,షేక్ గౌస్‌పాషా, మొహమ్మద్అఫ్రోజ్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త వ్యక్తుల సమాచారం ఇవ్వండి

**గుత్తే కోయ గూడెల్లో డిఎస్పి ఆకస్మిక తనిఖీలు**



**మణుగూరు సెప్టెంబర్ 26( నినాదం న్యూస్) :** అసాంఘిక వ్యక్తులు గాని అపరిచిత కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం కరకగూడెం మండలం రేగళ్ల పంచాయతీలో ఆదివాసి గిరిజన గొట్టే కోయ గూడేల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అపరచిత వ్యక్తులకు సహకరించి కష్టాలు కొని తెచ్చుకోవద్దని, అలాగే అటవీ ప్రాంతంలో జీవించే ఆదివాసి గిరిజనులు అంతా ప్రజాస్వామ్య బద్ధంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి గోత్తే కోయ గిరిజనలంతా అటవీ ఉత్పత్తులపై ఎక్కువ శాతం జీవిస్తున్నారని, వారి జీవన విధానంపై రాష్ట్ర ప్రభుత్వము అన్ని వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే ఆదివాసి గిరిజన గూడేల్లో విద్య వైద్యం త్రాగునీరు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికే మీ పిల్లలందరినీ ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో జాయినింగ్ చేయడం కూడా జరిగిందని ఆయన అన్నారు. ఇటువంటి ప్రశాంత జీవితాన్ని మరలా బుగ్గిపాలు చేసుకోవద్దని ఆయన కోరారు. అపరిచిత వ్యక్తులు గాని అసాంఘిక శక్తులు గాని మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి అసాంఘిక శక్తుల బానిస సంకెళ్లలో నుంచి విడుదలై తెలంగాణ రాష్ట్రానికి రావడం జరిగిందని అని పేర్కొన్నారు. అక్కడ జీవన విధానానికి ఇక్కడ జీవన విధానానికి బే రూజ్ చేసుకుంటూ జీవించాలని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రశాంత జీవితం గడిపే మీ జీవితాల్లో అశాంతిని నెలకొల్పేందుకు అసాంఘిక శక్తులు కనుక వస్తే వెంటనే సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసి గూడెల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారని, మెడికల్ క్యాంపులు ద్వారా మీరు మీ పిల్లలు వృద్ధులు ఆరోగ్య సేవలు పొంది ప్రశాంత జీవితం గడపాలని ఆయన పిలుపునిచ్చారు. మీరు విద్యావంతులు కాకపోయినా ఇప్పుడిప్పుడే మీ పిల్లలు విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యావంతులైన మీ పిల్లలు కూడా మాకు లాగే పెద్ద పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన పిలుపునిచ్చారు. చెడు అనేది వెంటనే సంక్రమిస్తుందని మంచి అనేది చాలా కాలం పడుతుందని ఈ విషయాన్ని మీరు అందరూ గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసి గూడెంలో చాలామంది మద్యం మత్తులో గిరిజనులు తాగి తూలుతున్నారని ఈ అలవాటును మానుకోవాలని అన్నారు. మంచి అలవాట్లను అవలంబించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కష్టించి పనిచేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉందని దీంతో మీరు ప్రశాంత జీవితం సాగించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మీ పిల్లలందరినీ క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేపించి విద్యాబుద్ధులు నేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. అటవీ ప్రాంతంలో జీవిస్తున్న పరిశుభ్రమైన ఆహారాన్ని భుజిస్తూ, తాగునీరు కలుషితం కాకుండా ఉండేలా చూసుకొని రోగాల బారి నుంచి కూడాబయటపడాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు. కరకగూడెం ఎస్సై రాజేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవనం శిథిలం ..

# విధుల్లో భయం భయం

- పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఏ డి ఏ వ్యవసాయ కార్యాలయం
- 60 సంవత్సరముల నాటి భవనం... పెచ్చులు ఊడి పడుతున్న వైనం
- బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్న అధికారులు
- ఆరు మండలాల రైతులకు ఇదే ప్రధాన కార్యాలయం
- విలువైన సమాచారం... భద్రపరచాలంటే భయం భయం...
- నూతన భవన నిర్మాణానికి మోక్షం వచ్చేనా...?







**కోదాడ, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు జవాబితారి తనంగా ఉంటాయి. విలువైన సమాచారాన్ని అందించేందుకు, ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన డేటాను భద్రపరిచేందుకు ఈ కార్యాలయాలు ద్రోహదపడతాయి. అంతటి ముఖ్యమైన సమాచారాన్ని అందించేటటువంటి ప్రభుత్వ కార్యాలయాల దుస్థితి దయనీయంగా మారింది. కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, ప్రజలకు నిరంతరం ఉపయోగపడే శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాలను పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం (ఏడిఏ వ్యవసాయ కార్యాలయం) భవనం పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరింది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వెనకవైపు ఉన్న ఈ భవనం పెచ్చులు ఊడి పడుతూ నిరం తరం భయం భయంగా గడపాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. 60 సంవత్సరాల నాటి బిల్డింగ్ కావడంతో పాత సినిమాలో చూసే విధంగా ఏదో బూత్ బంగ్లాగా ఈ కార్యాలయం మనకు దర్శనమిస్తుంది. కోదాడ మండలం తో పాటు అనంతగిరి, నడిగూడెం, మోతే, మునగాల, చిలుకూరు మండలాల గ్రామాలలోని వందలాది మంది రైతులకు ఈ కార్యాలయమే ప్రధానం. రైతులకు సంబంధించి అత్యంత విలువైన సమాచారం ఈ కార్యాలయంలో ఉంటుంది. రైతుబంధు నుండి రైతు రుణమాఫీ, పంట నష్టపోయిన రైతుల వివరాలు, రైతులకు సంబంధించి రైతులకు మేలు చేకూర్చే ప్రతి సమాచారం ఇక్కడ నుండే ఆయా మండలాలలోని వ్యవసాయ అధికారి కార్యాలయాలకు ఫార్వర్డ్ చేస్తారు. అంతటి విలువైన సమాచారం అందించే ఈ కార్యాలయం మాత్రం శిథిలావస్థకు చేరింది. ఈ కార్యాలయంలో ఏదైనా సమస్య చెప్పుకుందాం అని వచ్చే రైతులు సైతం భయం భయంగా కార్యాలయంలో ఉన్నతసేపు గడపాల్సి వస్తుంది. ఎక్కడ పెచ్చులు ఊడి తల మీద పడతాయని భయపడాల్సిన పరిస్థితి. వందలాది మంది రైతులకు ఉపయోగపడే ఈ కార్యాలయ స్థానంలో నూతన కార్యాలయం ఏర్పాటు చేసి రైతులకు మరింత సేవలను అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన భవన నిర్మాణానికి ఆమోదం తెలిపి, త్వరితగతన పనులు పూర్తిచేసి రైతులకు నూతన కార్యాలయం అందుబాటులోకి తేవాలని రైతుల కోరుతున్నారు.

## రాష్ట్ర ఖోఖో సబ్ జూనియర్ జట్టు కోచ్‌గా శ్రీదేవి



**సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)** సత్తుపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చీకటి శ్రీదేవి తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో జట్టు వ్యాయామ దర్శకురాలుగా ఎంపికయ్యారు. జాతీయ సబ్ జూనియర్ ఖోఖో జట్టు ఎంపిక కోసం జార్ఖండ్ రాష్ట్రంలోని సిండేగా జిల్లాలో అల్బర్ట్ ఎక్క స్టేడియం నందు ఈ నెల 28 నుండి జరిగే 34వ జాతీయ సబ్ జూనియర్ కోకో పోటీలలో పాల్గొనటానికి కల్లూరు స్టేడియం నుండి గురువారం బయలుదేరి వెళ్ళారు. తెలంగాణా రాష్ట్రం నుంచి 18 మంది బాలురు,18 మంది బాలికలు ఈ పోటీలలో పాల్గొంటున్నారని చీకటి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, పలువురు రాజకీయ నాయకులు, క్రీడాకారులు చీకటి శ్రీదేవికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి అత్యంత మంది క్రీడాకారులు జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత




**కొడంగల్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)** బొంరాస్ పేట్ మండలం లోని బాపల్లితాండ గ్రామ పంచాయతీ కి చెందిన శ్రీను నాయక్‌కు సిఎంఆర్ ఎఫ్ కింద ఒక్క లక్ష ఇరవై ఐదు వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోథ్యనాయక్, మహేందర్ సింగ్, దాస్యనాయక్, గంగ్యా నాయక్, హన్మంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

**మాదాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)(నినాదం) ప్రతినిధి** మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలానగర్ లైన్స్ క్లబ్ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్న 26 మంది విద్యార్థులను గుర్తించారు. వారఅందరికీ షీ ప్రా గాంధీ సౌజన్యంతో మారుతి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు, బాలమణి, లీలాదేవి, బాలమణి, లక్ష్మి దేవి, రాజ గోపాల రెడ్డి, ప్రేమ్ కుమార్, సారిక, విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల ఏర్పాటుకు కొలన్ హనుమంత రెడ్డి భరోసా

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ కౌసల్య కాలనీ కమిటీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ డివిజన్లో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టుటకు కావలసిన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే 17వ డివిజన్ కౌసల్య కాలనీలో సిసి రోడ్డుతో పాటు ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించుటకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 17 డివిజన్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, హరీష్ రెడ్డి, ప్రసాద్ రావు, లింగ రెడ్డి, పద్మ రావు, నాగేశ్వర్ రెడ్డి, గొల్ల కృష్ణ, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ( నినాదం న్యూస్)** చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశంలో చాకలి ఐలమ్మ 129 జయంతి సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన గొప్ప యోధురాలు అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాట తత్వం ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ,డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, నాగయ్య, ఉపేందర్, అచ్చయ్య పాల్గొన్నారు.

**సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)** సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు మున్సిపల్ చైర్మన్, అధికారులతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘవయి దయానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు పనితీరును శాఖల వారీగా తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో గల 23 వార్డులలో పూర్తి స్థాయిలో శానిటేషన్, డ్రైనేజీ క్లీనింగ్, వీధిలైట్లు పనులు చెయ్యాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ కాలంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అవినీతి మయంగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు సత్తుపల్లి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో అక్రమంగా అనుమతి లేకుండా నిర్మించిన భవనలు, కట్టడాలకు సంబంధిత అధికారులు ద్వారా నోటీసులు పంపించి, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్తుపల్లి పట్టణ ప్రజలకు అవినీతి లేని పాలన అధికారులు అందించాలని, మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సత్తుపల్లి పట్టణ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వెంటనే పరిశుభ్రత పనులు చెప్పట్టాలని తెలియజేసారు. ప్రజలకు పరిశుభ్రత, పచ్చదనం ప్రభుత్వ కార్యక్రమాలు పై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా చూడాలని, వాటిని గుర్తించి ఒక నివేదిక తయారు చెయ్యాలని అధికారులును ఆదేశించారు.



**సత్తుపల్లిలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఉన్న చాకలి ఐలమ్మలో విగ్రహం వద్ద, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో వేంసూర్ రోడ్‌లో గల ధోబి ఖానాలో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తుందని అన్నారు.

**సీ.ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

కోఠి మహిళా యూనివర్సిటీని చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో సీ.ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దోబీ ఖానలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు, సి.పి.ఎం నాయకులు మోరంపూడి పాండు, సి.పి.ఐ నాయకులు దండు ఆదినారాయణ, పి.డి.ఎస్.యు నాయకులు శరత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు మల్లికార్జున్, రజక సంఘం నాయకులు టోపీ శ్రీను, పంతంగి నరసింహారావు, రామ్మూర్తి తమ్ముడు, బలుసుపాటి ధను, లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులు పి.ఎల్ ప్రసాద్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు సుబ్బారావు, మాల మహానాడు నాయకులు సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐ.శ్రీను, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులతో పాటుగా వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మర్కోడు గ్రామంలో..**



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్ :** మర్కోడు గ్రామంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం ముప్పారపు రాము మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆమెను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ నారాయణ,ముప్పారపు నరసింహులు, బూరుగడ్డ గోవర్ధన్, ధర్మరాజులు, నారాయణ, ముప్పారపు సురేష్, ముప్పారపు రాము, ధర్మరాజుల నవీన్, తాళ్లపల్లి కృష్ణబాబు, బూర్గ రవి, తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో..** వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడ లో కొండా దంపతుల ఆదేశానుసారం 23వ డివిజన్ కొత్తవాడలో కొండా లక్ష్మణ్ బాబూజి జంక్షన్ వద్ద వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యం నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల బాధ్యులు, కొండా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

- గోదాం ఇంచార్జ్ కోటేష్‌కు వినతి



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 26(నినాదం న్యూస్ )**
గత కొంతకాలంగా దీర్ఘ కాలికంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మహబూబాద్ జిల్లా మరిపెడ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు అనంతగిరి.వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం గోదాం ఇన్చార్జి భూక్య. కోటేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ప్రజాప్రతినిధులు,మారిన దీర్ఘకాలికంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రధానంగా వేయింగ్ మిషన్ ద్వారా కాంటా పెట్టిన రేషన్ బియ్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని కోరారు. ప్రతి రేషన్ డీలర్ కు కింటాకు హమాలీ చార్జీలు రూ.10 మాత్రమే తీసుకోవాలని కోరారు.హమాలీలకు దగ్గరైతే పది రూపాయలు,దూరమైతే ఎక్కువ డబ్బులు ఆశించడం సరికాదన్నారు.దగ్గర దూరం చూడకుండా డీలర్ల అందరిని సమానంగా చూడాలని వారు కోరారు. డీలర్ల డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించి న గోదాం ఇన్చార్జి మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో సమస్యను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు దాసయ్య,నరసింహారావు,రాము,ఏ. శ్రీను,నాగేందర్,మల్లయ్య, రామన్న, అన్వర్,వెంకన్న, నరహరి, సంతోష్, సత్యనారాయణ,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ అధికారి ప్రవీణ్ సింగ్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
స్వచ్చత హి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ అధికారి ప్రవీణ్ సింగ్ అన్నారు. గురువారం ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు తో కలిసి స్వచ్చతా హి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇల్లు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.స్వచ్ఛ భారత్ మిషన్ పదేళ్ల పూర్తయిన సందర్భంగా, స్వచ్చత హి సేవా ప్రచారాన్ని దేశంలో స్వభావ స్వచ్చత, సంస్కార స్వచ్చత థీమ్‌తో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కోఆర్డినేటర్ వద్దానం శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మధుసూదన్, సృజన ఎన్ సి సి కాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోసు

**కోదాడ (అనంతగిరి )సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):**



వరదల్లో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోసు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనంతగిరి మండలం గొండ్రియల, కిష్టాపురం, చనుపల్లి గ్రామాలలో అనేకమంది ఇండ్లలోకి వరద నీరు చెరి నిరాశ్రయులయ్యారని, వరద ప్రవాహం కారణంగా తీవ్రస్థాయిలో మండల వ్యాప్తంగా పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద తీవ్రత కారణంగా గొండ్రియల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ పూర్తిగా కూలిపోయిందని తక్షణమే నూతన ప్రహరీ నిర్మించాలని కోరారు.

## ఖోఖోలో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

- తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ లాల్ బాహదూర్ స్టేడియం లో 34 వ జాతీయ సబ్ జూనియర్ ఖో ఖో శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి బహుమతులు అందజేసారు, ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డిప్యూటీ డైరక్టర్ చంద్రారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ ఖో ఖో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకంక్షించారు.

## పసిబిడ్డపై కొండంత ప్రేమ



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
మంత్రి కొండా సురేఖ పసిపిల్లల పై తనుకున్న మమకారాన్ని, ఆప్యాయతానురాగాలను మరోసారి చాటుకున్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి పై కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన మంత్రి సురేఖ బయట ఓ సీనియర్ మహిళా కానిస్టేబుల్ చేతిలో పసిబిడ్డను చూసి, కాన్వయ్ ఆపి ఆమె దగ్గరకు వెళ్ళారు. ఎండగా వుండటంతో ఆ బాలుడికి మంచినీళ్ళు తాగించి, పసిబిడ్డ తల్లి వివరాలను ఆరా తీశారు. బాబు తల్లి కూడా తనతో పాటు విధులను నిర్వహిస్తున్నారని ఆమె చెప్పటంతో మంత్రి సురేఖ బాబు తల్లి, కానిస్టేబుల్ శ్రీలతను పిలిచి మాట్లాడారు.వారిద్దరినీ తనతో పాటు కాన్వాయ్ లో కలెక్టరేట్ కార్యాలయంలోకి తీసుకుని వెళ్ళారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ మహిళా కానిస్టేబుల్ పరిస్థితిని వివరించి మరోచోట డ్యూటీ వేయాలని ఆదేశించారు.

# ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**
భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరనారిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి ఐలమ్మ అని అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, బిసి సంఘ నాయకులు, సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**వీర వనిత చాకలి ఐలమ్మ**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాల్ పల్లి ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణ రావు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఐలమ్మ నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రస్థానం ఒక శక్తివంతమైన అధ్యాయమని తెలిపారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఐలమ్మ త్యాగానికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కోటి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరున నామకరణం చేసినట్లు తెలిపారు. అలాగే ఐలమ్మ మనుమరాలును రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించినట్లు తెలిపారు. ఐలమ్మ ఆశయాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం : ఎస్పీ కిరణ్ ఖరే**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఎస్పీ ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లా



డుతూ చాకలి అయిలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, రాం మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ధైర్యశాలి చాకలి ఐలమ్మ : తహసిల్దార్ జి.శ్రీనివాస్**
**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునికతకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చిట్యాల (చాకలి) ఐలమ్మ అని తొర్రూరు తహసిల్దార్ జి.శ్రీనివాస్ కొనియాడారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడారు. డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య, ఆర్ఐ బషీర్, ఏఎస్ఓ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : ఎస్పీ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ స్టేషన్‌లవారీగా నమోదైన కేసులు, దర్యాప్తు జరిగిన విధానం, చార్జీషీట్‌లు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయన్న అంశాలపై ఎస్పీ, పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై చట్టపరంగా కఠిన



చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు జరగకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని, నేరాలకు పాల్పడేవారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, డీఎస్పీలు, సంపత్ రావు, రాం మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు పాల్గొన్నారు.



## వార్డు సమస్యలపై శ్రద్ధ చూపించండి : సిపిఎం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):**
ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వార్డు సమస్యల పరిష్కరించడంలో కూడా ఉంటే మంచిదని.. రెండవ వార్డులోని నాగేశ్వరరావు నగర్లో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న వారికి తక్షణమే రోడ్డు మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం నాగేశ్వరరావు నగర్ కాలనీ ప్రజలతో కలిసి సిపిఎం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మేనేజర్ కట్టస్వామిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొని రోడ్డు లేకపోయినా స్థానికులే రోడ్డు వేసుకొని వెళ్తున్నా వార్డులో డ్రైనేజీ వ్యవస్థ లేక పక్కనే ఉన్న బీసీ హాస్టల్, ఇతర స్థలాల నుంచి వచ్చే నీటి వల్ల రోడ్డు కొట్టుకుపోవడం జరుగుతుందని దానివల్ల ఆ బజారుకు వెళ్లాలంటే మరో దారి లేక అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని అన్నారు. మోకాళ్ళ లోతు నీళ్లలో వెళ్లాల్సిన సందర్భాలు దాపురిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో చూపించే ప్రత్యేక శ్రద్ధ వార్డు అభివృద్ధిలో కూడా చూపిస్తే బాగుంటుందని అన్నారు. అసలే రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు కంటాయపాలెం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారు కూడా అదే దారి వెంట వచ్చి ఉన్న దారిని సైతం నడవలేకుండా చేస్తున్నారని వెంటనే ఇలాంటి అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇటువైపు ఇసుక ట్రాక్టర్లు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రెండవ వార్డులోని నాగేశ్వరరావు నగర్ కాలనీ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి సిసి రోడ్డుతో పాటు విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని కోరారు. బజార్లో కూడా గడ్డి చెత్త పెరిగి పాములు అనేక రకాల విష పురుగులు ఉంటున్నాయని మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని అన్నారు. వినతి పత్రం తీసుకున్న చైర్మన్, మేనేజర్లు స్పందించి ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని.. వచ్చే బడ్జెట్లో సిసి రోడ్డు మంజూరు చేయించే విధంగా ప్రత్యేక చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నగేష్, యాకన్న, నాగేశ్వరరావు కాలనీ స్థానికులు వెంకట్ రెడ్డి, మంగీలాల్, రమేష్, దేవేందర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్**
**కాటారంలో సిపిఎం మండల మహాసభలు ప్రారంభం**

**కాటారం సెప్టెంబర్ 26 నినాదం న్యూస్**
ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గురువారం నాడు సిపిఎం కాటారం మండల కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో మండల ప్రథమ మహాసభను బొద్దు స్మరణ్ అధ్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపం ప్రకటించి అనంతరం నిర్వహించుకోవడం జరిగింది. మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి తన మరణాంతరం కూడా ప్రజలకు ఉపయోగపడే



వైద్య విద్యార్థులకు ప్రయోజనం ఉండాలని దేహాన్ని కూడా ఏవిన్స్ హాస్పిటల్‌కి దానం చేశారన్నారు. సిపిఎం పార్టీ నేతృత్వంలో ఎంతో మంది పేద ప్రజలకు భూపాలపల్లి పాత ఎర్ర చెరువులో గుడిసెలను వేసి ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని ఉంటున్న ప్రజలకు ఇప్పటికీ అండగా ఉందని అందుకే సిపిఎం ప్రజల కడుపు నింపేందుకే పోరాటాలు చేస్తుందని అన్నారు. సిపిఎం ఎప్పుడు పేదప్రజల పక్షాన్నే నిలబడుతుందని అన్నారు. ఈ మహాసభ నుంచి ఈ మండలంలో ప్రజా సమస్యలపై నూతన పోరాటాల వరవడిని సృష్టించి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ ఇళ్ల స్థలాలను కేటాయించాలని, వాటికి పట్టాలనివ్వాలని అదేవిధంగా భూపాలపల్లిలో పేద ప్రజలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం వెంటనే పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో ఉండే అటువంటి సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్ మండల కమిటీ సభ్యులు ఇస్నమ్మ మహేందర్ బొద్దు స్మరణ మల్లేశ్వరి బొద్దు కిషోర్‌లతోపాటు పార్టీ శాఖ కార్యదర్శులు శాఖ సభ్యులు 50 మంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు : తహసిల్దార్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):**
అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని తొర్రూరు తహసిల్దార్ జి.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. మంగళవారం అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు మడిపల్లి కాచికల్లు మధ్యలోని ఆకేరు వాగు దగ్గర తనిఖీలకు వెళ్లగా ఒక ట్రాక్టర్ పట్టుబడిందని ఆ ట్రాక్టర్‌ను సీజ్ చేసి స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఉంచడం జరిగిందని అన్నారు. జిల్లా ఉన్నతాధి కారుల సూచనల మేరకు ట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం కూడా జరుగుతుందని హెచ్చరించారు.



## స్వచ్ఛత సేవా పక్షోత్సవాలను సక్సెస్ చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని, పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ములుగు మండలం మల్లంపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద నిర్వహించిన ఇండోర్ గేమ్స్ చెస్ క్యారమ్స్ పోటీలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు. అంతకుముందు మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణలో ఉన్నమార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలం , అనంతరం జంగలపల్లిలోని మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడి షేడ్ లను ఉపయోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మిచుటకు ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, మార్కెట్ పశువుల సంత స్థలంలో మట్టి పోయించి చదును చేసి, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ రాజి, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ షర్ఫున్నీషా, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కోసం యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి : డిఎంహెచ్ఓ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసికార్యాలయంలోని డి.ఎం.హెచ్.ఓ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ.ఎన్.ఎంలతో సమావేశం నిర్వహించి అమ్మకోసం యాప్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎం. హెచ్.ఓ డాక్టరు మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఏఎన్ఎం అమ్మ కోసం ఆప్ ను డౌన్లోడ్ చేసుకొవలని అమ్మకోసం యాప్ ద్వారా హైరిక్స్ గర్భిణీ స్త్రీల మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా వివరాలు తెలియజేయాలని సూచించారు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాధపడుతున్నటువంటి రక్తహీనత, రక్తపోటు హైపర్ టెన్షన్, డయాబెటిస్, జాండీస్, గర్భిణీ సమయంలో పసకలు, క్షయ వ్యాధి, జ్వరము, హెచ్ఐవి, మెంటల్ హెల్త్, పిండం బరువు పెరగకపోవడం, ఫిట్స్, బ్లీడింగ్ విత్ 20 వీక్స్, మొదలగునటువంటి ప్రమాదకరమైన పరిస్థితుల నుండి గర్భిణీ స్త్రీలను ఎలా రక్షించాలి అనే పద్ధతులను ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా ఏఎన్ఎం లకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాప్ ట్రైనింగ్ డాక్టర్ రోహిణి డాక్టర్ మౌనిక, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌లే క్లినిక్‌లు

- తెర వెనుక కార్పొరేట్ స్థాయిలో వైద్యం
- దారి పొడవునా బారులు తీరుతున్న మెడికల్ షాపులు
- కొరవడిన వైద్యాధికారులు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 26(నినాదం న్యూస్ )**
మరిపెడ మండల కేంద్రంలో లాభర్జన ధ్యేయంగా కొందరు మెడికల్ షాప్‌ల్లోనే తెర వెనుక వైద్యం చేస్తున్నారు. సూది వేయడం వస్తే చాలు మెడికల్ షాప్‌లోనే డాక్టర్లుగా మారి అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని గ్లూకోస్ బాటిలను ఎక్కించి అధిక సొమ్మును వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రాణానికి భయపడి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళకుండా ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే ఉన్న ఆస్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు అనుకుంటున్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్‌లోను ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ వైద్యాధికారులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ కరువైందనేది కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

# విద్యార్థులు విద్యతోపాటు వృత్తి విద్య తరగతుల్లో శిక్షణ పొంది ఉండాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** విద్యార్థులు విద్యతోపాటు వృత్తి విద్య తరగతుల్లో శిక్షణ పొంది ఉండాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలోని విద్యార్థులకు దుర్గబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఎల్ ఎం డిఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ఎస్ ఏ జిటైలరింగ్ బ్యూటిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగ హాజరై శిక్షణ తరగతులలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్,టైలరింగ్, బ్యూటిషన్సంబందించిన సామగ్రిని విద్యా ర్థులకు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్ర సంస్థ యాజమాన్యంతో తెలంగాణ ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కా ర్పొ రేషన్ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి తో కలి సి పంపిణి చేశారు. ఈ సందర్భంగా పోరాట యో ధురాలుచాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి ఎమ్మెల్యే ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యా తరగతులల్లో శిక్షణ తీసుకొని విద్యార్థుల స్వతగా నిలబడాలని అన్నా రు. 2011-12 సంవత్సరం నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే కస్తూర్బా బా లికల విద్యాలయ నిర్మాణం కోసం ఆరోజు భూ మి పూజ చేసిన అనంతరం సంవత్సరంలోపే క స్తూర్బా బాలికల విద్యాల యాన్ని నిర్మాణం పూ ర్తి చేసుకొని 6,7 తరగతుల నుండి ఈ పాఠశాల ను ప్రారంభించుకోవడం జరిగింద న్నారు. ఈరోజు కస్తూర్బా బాలికల విద్యాల యం పాఠశాల స్థాయి నుండి ఇంటర్ స్థాయికి ఎదగడం చాలా గర్వంగా, సం తోషంగా ఉంది అని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఇంకా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనతో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికలకు చదువు తోపాటు అన్ని రకాల నైపుణ్యాలను అందిం చడం కోసం నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ తరగతులను విద్యార్థులను ఉపయోగించుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ విజయడిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత పాఠ శాల స్పెషల్ ఆఫీసర్ ఎం.స్వప్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక...



**మంథని సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు సమక్షంలో మెంగని తిరుపతి గురువారం పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీలో చేరానని అన్నారు. శ్రీధర్ బాబు సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారన్నారు. ఆయన వెంట మద్దేల రాజయ్య యార రాజయ్య తదితరులున్నారు.


దేశం కోసం రక్షణ రంగంలో

# పని చేయాలి

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26(నినాదం):** మన దేశం కోసం రక్షణ రంగంలో పనిచేయాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్‌లో గురువారం ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన భారత త్రివిధ దళాల్లో కీలకమైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'అగ్ని వీర్ వాయు' నియమకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ దేశాల యువత దేశ రక్షణ రంగంలో ముందుకు వచ్చి పని చేస్తున్నారన్నారు. మీరు కూడా దేశం కోసం పనిచేయాలని విద్యార్థులను కోరారు. వాయుసేన రంగంలో ఉద్యోగాల పట్ల అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, ఎస్.కె. జైనా లు మాట్లాడుతూ ఎయిర్ ఫోర్సులో కెరీర్ అవకాశాలు, ఎంపిక విధానం, ప్రిపరేషన్ తదితర వివరాలు తెలియజేశారు. ఇంటర్మీడియట్లో సైన్స్, నాన్ సైన్స్ సబ్జెక్టుల వారు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు అయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పి మైత్రేయి, ఎన్. రామచంద్రారెడ్డి, జి. రవీందర్ రెడ్డి, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్





**మంథనిటౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** బీజేపీ పిలుపు మేరకు సేవ పక్ష కార్యక్రమంలో భాగంగా మంథని పట్టణంలో గురువారం బీజేపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి ఉచిత మేగా హెల్త్‌క్యాంప్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయా లను బీజేపి ఎల్లప్పుడు గౌరవిస్తూ కొనసాగిస్తుందన్నారు. పేద ప్రజలకి ఆరోగ్యసేవలు అందించాలని సంక ల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, రేనే హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్





**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజర్ కమీషన్ వారి అద్వర్యంలో నిర్వహించిన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టెస్టింగ్ క్యాంపులో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలాజీ, తెలిపారు. ఈ నెల 19 నుండి 25 వరకు పెద్దపల్లి జిల్లాలోని, గోదావరిఖని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్, కరీంనగర్ జిల్లాలోని చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టెస్టింగ్ క్యాంపులో 7,8 తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 13 స్కౌట్స్, 6 గైడ్స్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర అత్యున్నత పురస్కారమైన రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించారు ఇట్టి ప్రతిభ పురస్కారాలను త్వరలో హైదరాబాద్ లో నిర్వహించే అభినందన సభలో అందుకొనున్నారు. ఇట్టి రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ ని, స్కౌట్స్ మాస్టర్లను పారమిత విద్యాసంస్థల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభనందించారు. రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ ని పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, స్కౌట్స్ గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్ లు అభినందించారు.

# అంగన్ వాడీల్లో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26( నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం నేర్పించాల న్నారు. హన్మంతునిపేట పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను సందర్శించిన కలెక్టర్ చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థుల గ్రహణ శక్తి మెరుగయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం వడ్డించాల న్నారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలని సూచిం చారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం యుపీఎస్లో విద్యార్థుల పరి జ్ఞానాన్ని పరీక్షించేందుకు పలు ప్రశ్నలు అడిగారు. కాసేపు ఉపాధ్యాయ పాత్ర పోషించారు. అంగన్వాడి కేంద్రం పరి శీలించిన కలెక్టర్ మరో భవనంలోకి తరలించేందుకు చర్య లు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లల ఎదు గుదలను రెగ్యులర్‌గా మానిటర్ చేయాలన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలనుగుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని ఆదేశించారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

## మేయర్ యాదగిరి సునీల్ రావు





**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్):** రజాకార్లకు, భూ స్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్ఫూర్తిని చాటిన వీరణారి చాకలి ఐలమ్మ అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమ నాయకురాలు చిట్యాల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై నగరంలోని ఆమే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు, రజక సంఘం నాయకులు కూడ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తూ,ఆమే పోరాట పటిమను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పోరాట జీవితం అందరికి స్ఫూర్తి దాయకం అన్నారు. రజాకార్లు, భూ పెత్తందారుల పై పోరాటం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆనాటి నుండి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా జరపాలని నిర్ణ యించారని తెలిపారు. గత పది సంవత్స రాల నుండి చాకలి ఐలమ్మ జయంతి వేడు కలను ఘనంగా జరుపుకొని ఆమే పోరాట పటిమను స్మరించు కోవడం జరుగుతుందని తెలిపారు. చాకలి ఐలమ్మ చరిత్ర ను దేశంతో పాటు ప్రపంచానికి చాటి చెప్పేలా చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం దని అన్నారు. చాకలి ఐలమ్మ లాంటి గొప్ప గొప్ప ఉద్యమం కారులను, పోరాట యోధులను గుర్తుంచుకొని చరిత్రను తెలుసు కోవాల న్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న దురాగాతాలను అరాచకాలను ఎదురించే శక్తిని ప్రజల్లో వచ్చేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించేలా మనమంతా కృషి చేయాలని వీరనారులు, వీరుల చరిత్ర భావి తరానికి స్ఫూర్తిగా నిలిచేలా ఇలాంటి వేడుకలు జరపాలన్నారు. ప్రజలందరకి చాకలి ఐలమ్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు నేతికుంట యాదయ్య, కచ్చు రవి, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఎడ్ల సరిత అశోక్, కోల మాలతి సంపత్, రజక సంఘ నాయకులు మైఖేల్ శ్రీనివాస్, ప్రశాంత్, పూసాల సంపత్, జంగాలపల్లి కుమార్, రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నివేదిక రూప కల్పన చేయాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి15 కిలోమీటర్ల విస్తీర్ణంలో గల గ్రామాల సమగ్ర నివేదికను అర్బన్ డెవలపమెంట్ అథారిటీ సిఫార్సుల మేరకు 3రోజులలో అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారు లను ఆదేశించారు. జిల్లా ఐడిఓసి కార్యా లయపు కాన్ఫరెన్స్ హాలు భూపాలపల్లి నుండి 15 కిలోమీటర్లు పరిధిలోని గ్రామాల నివేదికలు రూపకల్పనపై రెవెన్యూ, మున్సిపల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా అర్బన్ డెవలప్ మెంట్ అధారిటీ సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలో మీటర్ల దూరం వరకు ఉన్న గ్రామాలతో కూడిన మ్యాపును తయారు చేసి సమగ్ర నివేదికను అందజేయాలని తెలిపారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుంది కాబట్టి అధికారులు మూడు రోజులలో పూర్తి స్థాయి నివేదికలు తయారు చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఆర్డీవో మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, టిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## శాసనసభ్యులు కాలే యాదయ్య

- రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు
- ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రజా సంఘాల నాయకులు



**చేవెళ్ళ, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు గడీలపై పాలనపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ళ పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని స్థానిక ప్రజాప్రతితులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి శంకర్పల్లి చౌరస్తా లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని తెలిపారు. రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు చిట్యాల ఐలమ్మ అని అన్నారు. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమం లో భాగస్వామ్యం కావడంలో ఆమె స్ఫూర్తి ఎక్కువ అని తెలిపారు. ఉద్యమ పోరాటంలో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్స్ సున్నపు వసంతం మర్పల్లి కృష్ణారెడ్డి, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ రవీందర్ పడాల రాములు చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగిడి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,దండు రవీందర్ సత్యం, నరేందర్ పొట్ట ప్రశాంత్, రజక సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ముగిసిన జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేత



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** గతమూడు రోజుల నుండి జరుగుతున్న జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు గురువారం అ ట్టహాసంగా ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారు లకు ఎంఈఓ రాజయ్య, సీనియర్ క్రీడాకారుడు గాజుల రాజమల్లు బహుమతులను అందజేశా రు. ఈసందర్భంగా మాట్లా డుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో చక్కగా రాణించాలని, అందుకు పాఠశాల నిర్వహకులు నిత్యం క్రీడలను నిర్వహించాలని సూచించారు. రానున్న రోజు ల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుంద ని, క్రీడా కారులు ఓటమి గెలుపుకు నాంది అని, గెలిచిన విద్యార్థులు మరింత ముందుకు సాగా లనిసూచించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జోనల్ కన్వీనర్ దాసరి రమేష్,మండల కన్వీనర్ ప్రణయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసా ద్,సంధ్య, ఆసియా, వెంకటేష్, కుమార్, శ్రీనివాస్, సంపత్, మధుకర్,సత్యం,ఇక్బాల్,సతీష్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హుజురాబాద్ పోలీసులు

- నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఏసిపి సిహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** సమా జంలో మానవ విలువలు తగ్గి, మనుషులు మానవత్వం కోల్పో తున్న సమయంలో ఓ నిరుపేద కుటుంబంలో ఆ కుటుంబ(పెద్ద) పోషకుడు మరణిస్తే మేమున్నా మంటూ హుజురాబాద్ పోలీసులు ముందుకు వచ్చి తమ పెద్ద మనస్సును చాటుకున్నారు. పోలీసులు స్పందించిన తీరు పట్ల స్థానిక ప్రజలంతా శభాష్ పోలీసు అంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో ఓ నిరుపేద మృతి చెందితే ఇంటి ఓనరు చీదరించు కోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో దాతల సహాయం కోసం ఎదురు చూశారు. అక్కడ నెలకొన్న హృదయ విదారక ఘటన విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోట లక్ష్మణ్ మంగళ వారం అనారోగ్యంతో మరణిస్తే గ్రామస్తులంతా కలిసి దహన సంస్కారాలు నిర్వహించారు. హుజురాబాద్ పోలీసులు కూడా మేమున్నాం అంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం ఏసీపీ శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ లక్ష్మణ్ ఘటన తమను చాలా బాధకు గురి చేసిందని అన్నారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని వారి పిల్లల చదువుకు పోలీసుల తరపున సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. పోలీసులు స్పందించిన తీరును నియోజకవర్గం ప్రజలు అభినందిస్తున్నారు. పోలీసులు అంటే ఇలా ఉండాలి అని చర్చించుకుంటున్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమంత్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26( నినాదం):** సెప్టెంబర్ 28న పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్ కుమార్ అన్నారు. కక్షిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా కోర్టు ఆవరణలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. హేమంత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ లో సుమారు 1400 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని తెలిపారు. లోక్ అథాలత్ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోగించుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, న్యాయవాదులు కక్ష దారుల మధ్య రాజీ కుదిర్చేందుకు సహకారం అందించాలన్నారు. లోక్ అదాలత్‌లో పోలీస్ , మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, చెక్ బౌన్స్ కేసులు, ఎలక్ట్రిసిటీ అథారిటీకి, మనీ రికవరీ, ఇతర సివిల్ కేసులు, మున్సిపాలిటీకి సంబందించిన కేసులను కూడా రాజీ మార్గం ద్వారా పరిష్కరించు కోవచ్చున్నారు. సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట నిప్పుకణిక వీరనారి చాకలి ఐలమ్మ

- చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన రెడ్డి



**జగిత్యాల, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** సాయుధ పోరాట నిప్పు కణిక, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి. జీవన రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తొ కలిసి చింతకుంట చెరువు సమీపంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి గురించి తెలిపారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి రోజులను కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ భావితరాలకు ఆమె స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. యావత్ మహిళా లోకానికి ఆదర్శమైనటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ నైజాం రాచరిక పాలనలో భూస్వామ్య వ్యవస్థను నిర్వహింప విదంగా దున్నే వారిదే భూమి ఆలోచన విధానంతో ఆనాటి భూస్వామ్య వ్యవస్థను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ గారు అందరికీ ఆదర్శమని, ఆనాటి రజాకర్లను ఎదిరించి పోరాటం చేయడమే గాని నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా పోరాటం చేయడంలో ముందు నిలిచినటువంటి ఐలమ్మ అందరికి స్ఫూర్తిదాయకమని అని తెలిపారు. ఈ స్ఫూర్తి మన ఆడబిడ్డలకు నింపే విధంగా ఇప్పటి విద్యార్థినులకు ఐలమ్మ స్ఫూర్తిగా తీసుకొని ఒక ఆత్మవిశ్వాసం తోని ముందుకు పోయే విధంగా ఉండాలని ఒక భావనతో మహిళా యూనివర్సిటీ కి గౌరవ ముఖ్యమంత్రి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి. జీవన రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ పి. రాంబాబు, మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, వివిధ సంఘాల సభ్యులు నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడిని కలిసిన జిల్లా ఎన్ఎస్‌యూఐ నాయకులు

- ఢిల్లీ యూనివర్సిటీ ఎలక్షన్ ప్రచారంలో జిల్లా నేతలు
- ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ జెండా ఎగురవేస్తాం
- ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇమ్రాన్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో గెలుపు కొరకు గత పది రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ఒక ప్రకటన తెలిపారు. ఢిల్లీ యూని వర్సిటీ ఎన్నికల్లో భాగంగా జిల్లా నుండి వెళ్లిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ, ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ఎస్యుఐ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. యూనివర్సిటీలో ప్రతి విద్యార్థిని కలిసి ఎన్ఎస్యుఐ అభ్యర్థిని గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు విద్యార్థిని విద్యార్థులను కలిసి ఎన్ ఎస్ యు ఐ మినీ ఫెస్టివల్ గురించి వివరిస్తూ అందరికీ అందుబాటులో విద్య విద్వేషపూరితమైన వాటిని రెచ్చగొట్టే విభజన శక్తుల నుండి క్యాంపస్ ను పడడం స్త్రీలకు ఆరోగ్యం వారి శ్రేయస్సు ను పెంపొందించడానికి ఒక సెమిస్టర్ కు 12 రోజులు రుతుస్రావం సెలవును ప్రవేశపెట్టడం ఆడ మగ తారతమ్యం లేకుండా మెంటల్ హెల్త్ చెకప్ లు ఎస్సీ, ఎస్టీ బీసీలకు మరిన్ని స్కాలర్షిప్ అవకాశాలను అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రచారం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు సమీర్ ఫహాద్ రాజేష్ అరవింద్ అవినాష్ అజయ్ అశోక్ రోహిత్ తదితరులు ఉన్నారు.

## సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

- జమ్మికుంట మాజీ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్ ) :** సుమారు 8 సంవత్సరాలు జమ్మికుంట మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించానని నేను పనిచేసిన సమయంలో నాకు సహకరించిన ప్రతి తల్లిదండ్రికి, విద్యార్థిని విద్యార్థులకు, సహచర ఉపాధ్యాయులకు, మండల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యాయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని జమ్మికుంట మాజీ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలో ఉన్నతమైనటువంటిది విద్య అని విద్యను బోధించే ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రభుత్వం పంపించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ నా యొక్క విధిని నిర్వర్తించానని ఈ ఎనిమిది సంవత్సరాల సమయంలో నేను ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నా యొక్క బాధ్యతను నిర్వర్తించానని నాకు సహకరించిన వీణవంక, ఇల్లంతకుంట, జమ్మికుంట మండల ప్రజలకి, పత్రికా మిత్రులకి, నా శ్రేయోభిలాషుల కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




- డిగ్రీ కాలేజీ నుండి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ
- రైల్వే స్టేషన్ ప్రాంతాన్ని శుభ్రం చేసిన డిగ్రీ కాలేజీ విద్యార్థులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాళ్ళ ఇంటర్వ్యూ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి రైల్వే స్టేషన్ వరకు భారీగా విద్యార్థులు ర్యాలీ తో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని రక్షించు కుందాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం జమ్మికుంట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను విద్యార్థులు శుభ్రం చేశారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెలు కుమార్ మాట్లాడుతూ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ప్లాస్టిక్ వాడకం మన జీవితంలో ఒక భాగం అయిందని వీలైనంత త్వరగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే ప్లాస్టిక్ ను తరిమి వేయాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతే మన భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ ను అంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్ర%శీ%, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ రవి, ఎల్ రవీందర్ అధ్యాపకులు డాక్టర్ రాజకుమార్ ఉమా కిరణ్, కిరణ్ కుమార్ డాక్టర్ రవి ప్రకాష్ డాక్టర్ శ్రీనివాస్ అరుణ్ రాజ్ శ్రీనివాస్ సాయి శ్రీకాంత్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట నూతన విద్యాధికారికి ఘన సన్మానం



**జమ్మికుంట సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుసుకున్న మంతెన హేమలత ని ఎస్ టీ యూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రజాక్ పాషా,ప్రధానకార్యదర్శి పురుషోత్తం మూర్తి, జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్, జిల్లా నాయకులు శెట్టి రాజమౌళి,, దేవునూరి రఘు, మండల అసోసియేట్ అధ్యక్షుడు మెడుదల నాగరాజు, నాయకులు కుర్ర సమ్మయ్య లోకిని తిరుపతి,విమ్. శ్రీనివాస్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న మండల విద్యాధికారి,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు.

## బాలింతలు పిల్లల తల్లులకు పోషకాహారం పై అవగాహన

- బాలింతలు, పిల్లల తల్లులకు పోషకాహారం పై అవగాహన సదస్సు



**కోరుట్ల, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** పోషణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో బాలింతలు పిల్లల తల్లులకు పోషకాహారం పై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక గ్రామ కార్యదర్శి నవీన్ బాలింతలు పిల్లల తల్లులకు పౌష్టికాహార ప్రాముఖ్యతను తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరు కేంద్రాలకు ఎత్తు జబ్బ చుట్టు కొలతలు తీయించుకొని బిడ్డ పెరుగుదలకు అవసరమైన సలహాలను అంగన్వాడీ టీచర్ల ద్వారా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలింతలకు శ్రీమంతము, మూడు సంవత్సరాల నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విమల రాజమణి కాలేశ్వరి మంజుల శైలజ సుజాత, గర్భిణీలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలి

- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు
- జమ్మికుంటలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించాలని తెలంగాణ పౌరుషాన్ని పోరాటాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రచించిన గొప్ప పోరాట యోధురాలు అని కొనియాడారు. వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.జమ్మికుంట రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ అమెనస్ఫూర్తి గా తీసుకొని చాకలి ఐలమ్మ యూనివర్టి పేరు పెట్టినందుకు ఐలమ్మ మనవరాలు శ్వేతకి ప్రభుత్వం హొదా కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించడానికి మాకు అన్ని రకాల సహకరించిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమం లో వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి కౌన్సిలర్ పొన్నగంటి సారంగపాణి అధ్యక్షుడు వర గంటి సదానందం వైస్ ప్రెసిడెంట్ రాసమల్ల రవి ప్రధానకార్యదర్శి బూరుగుపల్లి రాము పసునూరి .మల్లికార్జున్ బూరుగుపల్లి కిరణ్ ధర్ముల శంకర్ బీసీ నాయ కులు కాసుల కిరణ్ కుమార్.. ఓజ్జ శ్రీనివాస్ ముప్పు రాయబోసు పూసాల శ్రీనివాస్ పసునూటి ఐలయ్య ఎలకపల్లి శ్రీనివాస్.చిన్నింటి నాగేందర్ పైతరి రామచందర్ సంపత్ శ్రీకాంత్ .నాగరాజు రాకేష్ రాజేష్ చేందు..సదానందం మహేందర్ రమేష్ సంపత్ శ్రీనివాసు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తి ఐలమ్మ

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు తెలంగాణ సాయుద పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో, కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది చిట్యాల ఐలమ్మ అన్నారు.తెలంగాణ స్వాతంత్రోద్యమంలో మరియు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు . తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు రావు, ఏఓ శశికళ, డిఎస్పీ రవీంద్ర కుమార్,డిసిఆర్బీ, ఎస్ బి ఇన్స్పెక్టర్లు , శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ లు రామక్రిష్ణ, వేణు, ఆర్ ఎస్ ఐ లు, డిపిఓ కార్యాలయం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీది కుక్కలు.. ఏబీసీ కేంద్రానికి తరలింపు



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్ ) :** కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలో కుక్కలు అత్యధికంగా ఉన్నందున కుక్కల దాడి వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కరీంనగర్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి ఏబీసీ సెంటర్, స్వతంత్ర సంస్థ ఏజెన్సీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కొత్త పెల్లి పట్టణంలో ఉన్నటువంటి కుక్కలను పట్టి ఏబీసీ కేంద్రానికి తరలించి వాటికి పుట్టుక, కంట్రోల్ చేయించడం జరుగుతుందని మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు ఒక ప్రకటన లో తెలిపారు.

## నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ తెస్తా

- రాజకీయాల్లో విద్యావేత్తలకు అవకాశం ఇవ్వండి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డా.నరేందర్ రెడ్డి




**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్) :** రాజకీయాల్లో చదువుకున్న మేధావులు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. విద్యావంతులు ఎన్నికల్లో గెలిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించగలరని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటన కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు ఉద్యోగులకు అన్ని రకాల వసతులతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకై కృషి చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల జారీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.. పట్టభద్రులందరు స్వచ్ఛందంగా ఓటు నమోదుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల వివిధ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ట్రస్మా ,టీపీజమా , టీపీడీమ రాష్ట్ర ప్రతినిధులు మేధావులు,విద్యావేత్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొన్న తెలంగాణ మహిళల వీర త్వన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం ఒంటరిగా పోరాటం చేసి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది.చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.మహిళా శ్రీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి తీసుకొని తన ఆశయాలను కోసాగిస్తామని ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు వరంగంటి సదానందం బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ పల్లపు రవి రజక సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము . బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి తుడి రవిచంద్ర రెడ్డి కార్యదర్శి పూసల శ్రీనివాస్ ఎల్కాపెల్లి శ్రీనివాస్



రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలి

- మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై వార్డు ప్రజలకు మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి విలువడే చెత్తను తడి పొడి చెత్తను వేరు చేసి ఇచ్చినట్లయితే తడి చెత్తను ఎరువు తయారు చేసే కేంద్రానికి పంపిస్తామని పొడి చెత్తను వేరు చేసి ఇస్తే పొడి వనరుల కేంద్రానికి పంపించి రిసైకిల్ చేసే కంపెనీలకు పంపిస్తామని సూచనలు చేసారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛ జమ్మికుంట గా మార్చుటకు భాగస్వామ్యులు కావాలని తెలియజేసారు. మార్పు అనేది మన ఇంటి నుండి మొదలవుతే అది పట్టణం మొత్తం మొదలవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛ జమ్మికుంట కొరకు తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనానికి అందించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

# కమ్మటి నిద్ర.. కాసుల పంట!




కంటికి సరిపడా నిద్ర.. కడుపు నిండా తిండికి భారతీయులు నోచుకోవడం లేదు. ఆధునిక జీవనశైలి పేరుతో ప్రశాంతమైన నిద్రకు దూరమవుతున్నారు. 'ద గ్రేట్ ఇండియన్ స్లీప్ స్కోర్‌కార్డ్ – 2024' ఎడిషన్ ప్రకారం.. దాదాపు 50 శాతం మంది భారతీయులు నిద్రలేమితో బాధపడుతున్నారు. ఈ క్రమంలో బెంగళూరుకు చెందిన ఓ మహిళ.. కమ్మటి నిద్రతో రూ.9లక్షల బహుమతిని గెలుచుకొని 'ఔరా!' అనిపించారు. వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరుకు చెందిన సాయిశ్వరి పాటిల్.. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా పనిచేస్తున్నారు. 'వేక్‌ఫిట్' సంస్థ ఏటా నిర్వహించే 'స్లీప్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్' మూడో సీజన్‌లో మరో 11మందితో కలిసి పాల్గొన్నారు. ఈ పోటీలో భాగంగా ప్రతి ఒక్కరూ రోజూ ఎనిమిది నుంచి తొమ్మిది గంటల సంపూర్ణ నిద్రను అనుభవించాలి. పగటిపూట కూడా 20 నిమిషాలపాటు కమ్మటి నిద్ర పోవాలి. కొన్ని ప్రత్యేకమైన పరికరాల ద్వారా వీరి నిద్రను నిర్వాహకులు ట్రాక్ చేస్తారు. ఎవరెవరు ఎన్ని గంటలు గాఢంగా నిద్ర పోయారో తెలుసుకుంటారు. అన్ని పరీక్షల్లో నెగ్గినవారికి 'స్లీప్ చాంపియన్' టైటిల్‌తోపాటు రూ.9 లక్షల భారీ మొత్తాన్ని బహుమతిగా అందజేస్తారు. ఈ పోటీలో సాయిశ్వరి పాటిల్ గెలుపొంది.. నగదు బహుమతిని కైవసం చేసుకున్నారు.

# చియా..లిమిట్‌లోనే



చియా గింజలను ఎక్కువగా తీసుకుంటే.. జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది. అందులోనూ తక్కువ నీటిలో ఎక్కువ గింజలను కలిపి తీసుకుంటే.. మరిన్ని తిప్పలు తప్పవు మరి. చియా గింజలు పడనివారికి చర్మ సమస్యలు ఎదురుకావొచ్చు. పూర్తిగా నానబెట్టకుండా తీసుకుంటే.. గొంతునొప్పి పలకరించవచ్చు. ఫైబర్ గనులు.. చియా గింజలు! ఈ ఫైబర్ పెరిగితే.. ఇతర పోషకాలపై ప్రభావం పడుతుంది. ఇతర ఆహార పదార్థాలలోని పోషకాలను శరీరం గ్రహించకుండా చేస్తుంది. దీంతో పోషకాహార లోపం ఏర్పడుతుంది. రక్తపోటు తగ్గడానికి చియా గింజల్ని ఆశ్రయిస్తారు. కానీ, ఎక్కువ మోతాదులో తీసుకుంటే.. లో బీపీ మిమ్మల్ని ఆశ్రయిస్తుంది. చియా గింజలు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. అయితే.. పరిమితికి మించి తీసుకుంటే ఆ నియంత్రణ అదుపు తప్పుతుంది. కొత్త ఇబ్బందులను తెచ్చిపెడుతుంది. ఈ గింజల్ని అదే పనిగా తీసుకుంటే.. శరీరంలో క్యాలరీలతోపాటు శరీర బరువూ పెరుగుతుంది.అందుకే, అతి ఎప్పటికీ మంచిది కాదు కాబట్టి, చియా గింజలను అవసరమైనంత వరకే తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సలహా ఇస్తున్నారు.

# పొగరాయుళ్లు ఊదేస్తున్నారు



**నియంత్రణ లేని బహిరంగ ధూమపానం - పట్టింపు లేని పోలీస్, వైద్యా ఆరోగ్యశాఖల అధికారులు**



**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):** బహిరంగ ధూమపానం నియంత్రణకు చట్టం ఉన్నా అమలు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. దీంతో పొగరాయుళ్లు బహిరంగంగానే సిగరెట్లు, బీడీలు ఊదేస్తున్నారు. ఎదుటివారికి ఇబ్బంది ఉంటుందనే కనీస సంస్కారం మరచి గుప్పు గుప్పునా 'పొగ' తాగేస్తున్నారు. దీనిపై పోలీస్, వైద్య ఆరోగ్యశాఖలో అంతగా 'ఫోకస్' పెట్టడం లేదు. అడిగేవారే లేరు ఇంకా తమకేమి అడ్డన్నట్లు పొగరాయుళ్లు రెచ్చిపోతున్నారు. దేశవ్యాప్తంగా ధూమపాన చట్టం 2008లో అమల్లోకి వచ్చింది. అమలు చేసే బాధ్యతను వైద్యారోగ్య పోలీస్ శాఖలకు అప్పగించారు. నిబంధనల ప్రకారం బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సినిమాహాళ్లు, మార్కెట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, జనసంచారం ఉండే ప్రదేశాలలో ధూమపాన నిషేధం అమలు చేయాలి. అతిక్రమించిన వారికి రూ.200 జరిమానాతో పాటు జైలు శిక్ష విధించాలి. 18 సంవత్సరాల లోపు ఉన్నవారికి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జరిమానా విధించాలి. రామ గుండం కమిషనరేట్ పరిధిలోని 2024లో ఇప్పటివరకు కేవలం 58 మంది పైనే జరిమానా విధించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 31 కేసులు, మంచిర్యాల జిల్లా పరిధిలో 27 కేసులున్నాయి. దీన్ని బట్టి బహిరంగ ధూమపానం పై పోలీస్ శాఖ ఎంతటి నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**నిషేధం అమలు నామ మాత్రమే...**

రాష్ట్రవ్యాప్తంగా సిగరెట్ తాగే వారి సంఖ్య లక్షల్లోనే ఉంది. మహిళలు కూడా సిగరెట్ తాగే సంస్కృతి పట్టణాల్లో కనిపిస్తోంది. సరదాగా మొదలయ్యే ధూమపానం వ్యసనంగా మారుతుంది. రోజుకు 20 నుంచి 30 సిగరెట్లు తాగే వాళ్ళున్నారు. అది వారి బలహీనత అయినప్పటికీ బహిరంగ ప్రదేశాల్లో తాగడమే ఇతరులకు ఇబ్బందికరంగా మారుతోంది. కొందరు తామున్న ప్రదేశం మరిచి సిగరెట్ తాగుతున్నారు. పాన్ షాప్‌ల వద్ద సిగరెట్ కొన్న వెంటనే పెదవుల మధ్య పెట్టుకుని అగ్గిపుల్ల అంటించడం నిత్యం జరుగుతున్నదే. బస్టాండ్లు మార్కెట్లు.. రద్దీప్రాంతాల్లో బహిరంగ ధూమపానానికి అడ్డే లేకుండా పోతుంది. హైదరాబాద్‌తో పాటు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పోలీసులు అప్పుడప్పుడు బహిరంగ ధూమపానం పై కొరడా జులుపుతున్నారు. చాలా జిల్లాల్లో పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ధూమపానంపై పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇదేదో సాధారణ విషయం అన్నట్లుగానే భావిస్తున్నారు. దీంతో పొగరాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ పొగ ఊదేస్తున్నారు. పొగరాయుళ్ల అలవాటుతో చేసే పొరపాటు ఇతరుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. పోలీసులతో పాటు బహిరంగ ధూమ పానం నియంత్రించే బాధ్యత వైద్యారోగ్య శాఖపై ఉన్నా అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

**ఎదుటివారి ఇబ్బంది పట్టని వైనం...**

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం వల్ల ఎదుటివారు ఇబ్బంది పడుతున్నారు. పొగ తాగే వారితోపాటు పీల్చినా అదే తరహా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వైద్యులు చెబుతున్నారు. పక్కవాళ్లు ధూమపానం చేయడం వలన వచ్చే పొగను అప్రయత్నంగా పీల్చడం ద్వారా ఇతరులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందంటున్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ తదితర ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి పొగ మరింత అనారోగ్యాన్ని కలిగించే అవకాశం ఉంటుందని తెలిపారు. పొగ తాగడం వల్ల క్షయ, క్యాన్సర్ లాంటి వ్యాధుల బారిన పడిన పొగరాయుళ్ళెందరో ఉన్నారు. తాము ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాక ఎదుటివారికి అవే దుష్ఫలితాలను అంటగడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి బహిరంగ దూమపా నంపై కొరడా ఝులిపించాల్సి ఉంది.

## కంద అట్లు

**కావాల్సినవి:** కందగడ్డ: మీడియం సైజు ఒకటి, పెసరపప్పు: ఒక కప్పు, బియ్యం: పావుకప్పు, అల్లం: చిన్న ముక్క, పచ్చిమిర్చి: రెండు, కొత్తిమీర: కొద్దిగా, కరివేపాకు: రెండు రెబ్బలు, జీలకర్ర: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: తగినంత

**తయారుచేసే విధానం:** పెసరపప్పు, బియ్యం మూడు గంటలు నానబెట్టుకోవాలి. కందగడ్డను చిన్నసైజు ముక్కల్లా కట్ చేసుకోవాలి. నానబెట్టిన బియ్యం, పెసరపప్పును మిక్సీలో దోశ పిండిలా రుబ్బుకోవాలి. పిండి రుబ్బుతున్నప్పుడే కంద ముక్కలు, అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు, జీలకర్ర, కొత్తిమీర వేసి అన్నీ మెదిగేలా బాగా రుబ్బుకోవాలి. తర్వాత తగినంత ఉప్పు వేసుకొని పిండిని బాగా కలపాలి. పెనం మీద కొద్దిగా నూనె వేసుకొని.. ఈ పిండితో అట్లు వేసి దోరగా కాల్చుకోవాలి. అన్నంలోకి నంజుకోవడానికి ఇవి చాలా బాగుంటాయి.



# అవని

## పోటీ పరీక్షల కోసం అవగాహనా కార్యక్రమం
### ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుసేని ఆలం



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** విద్యార్థి, విద్యార్థినిలు కోరుకునే ఏదైనా పోటీ పరీక్షల్లో అర్హత సాధించడానికి, పరీక్షల ప్రిపరేషన్ వ్యూహం, సిలబస్, ముఖ్యమైన అంశాలు మరియు మూల్యాంకనంతో పాటు దేశంలో నిర్వహించబడే పోటీ పరీక్షల తయారీ కోసం పుస్తకాల జాబితా ముందుకు సాగడానికి మరియు పరీక్షను విజయవంతంగా ఛేదించడానికి ప్రిపరేషన్ మరియు చిట్కాల గురించి సరైన విధానం గురించి మరింత తెలుసుకోవడానికి పిల్లలకు అవగాహనా కలిపించటం కోసం శ్రీధర్ కాలేజ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వాళ్ళు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, హుస్సేన్ ఆలం, డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో లో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీధర్ కాలేజ్ ఫర్ కంపెటేటివ్ వీరాస్వామి మాట్లాడుతూ పరీక్షల ప్రిపరేషన్ వ్యూహం, సిలబస్, ముఖ్యమైన అంశాల గురించి అవగహన కలిపించారు, ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్, అప్పయ చిన్నమ్మ, డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ హెచ్ఓడి డా.పి మంజుల, డా. ప్రసన్న డా. అనిత మెంగా, అరుణ తదితరులు పాల్గొన్నారు

## ఎగ్‌ప్లాంట్ పిజ్జా తయారీ విధానం

### తయారీకి కావలసిన పదార్థాలు




ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్స్లిమెన్: పావు కప్పు, ఆలివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం...** ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్స్లిమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం.

# నినాదం మార్కెట్
# NINADAM MARKET

## ఐ-ఫోన్లపై భారీ డిస్కౌంట్లు.. ఫ్లిప్‌కార్ట్



ఆపిల్ ఐ-ఫోన్ అంటే ఎవరికైనా ఇష్టమే.. ఈ గ్లోబల్ టెక్ దిగ్గజం తయారు చేసే ఐ-ఫోన్లు భారీ ధరలతో వస్తుంటాయి. కానీ డిస్కౌంట్ ధరలపై అందుబాటులోకి వస్తే సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. ప్రస్తుతం పండుగల సీజన్ సందర్భంగా ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ ఫ్లిప్ కార్ట్, అమెజాన్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో ఆపిల్ ఐ-ఫోన్లపై డిస్కౌంట్ ఎంత లభిస్తుందో తెలుసుకుందామా.. ఈ నెల తొమ్మిదో తేదీన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ సందర్భంగా ఐ-ఫోన్ 15 ధర భారీగా తగ్గించింది ఆపిల్. ఐ-ఫోన్ 16 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.69,900 కాగా, ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ లో రూ.54,999లకే అందుబాటులో ఉంది. దీనికి తోడు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద మరో రూ.3,000, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.2000 రాయితీ పొందొచ్చు. అంటే రూ.49,999లకే ఐ-ఫోన్ 15 సొంతం చేసుకోవచ్చు. ఆపిల్ ఐ-ఫోన్ 15 ప్రో ఫోన్ రూ.1,34,000 నుంచి రూ.99,999లకు దిగి వచ్చింది. ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ రూ.5000, ఎక్స్ఛేంజ్ బోనస్ రూ.5000 కలుపుకుని రూ.89,999లకు లభిస్తుంది. ఇక ఐ-ఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ లాంచింగ్ ధర రూ.1,59,900 నుంచి రూ.1,09,999లకు దిగి వచ్చింది.

**ఐ-ఫోన్ 13 ఫోన్‌పై ఇలా డిస్కౌంట్...** మూడేండ్ల క్రితం ఆపిల్ ఐ-ఫోన్ 13 ఫోన్ మార్కెట్లో ఆవిష్కరించారు. దీని లాంచింగ్ ధర రూ.59,600. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ 2024లో రూ.41,999లకే ధర తగ్గించారు. ఎస్బీఐ కార్డులతో కొనుగోలు చేస్తే రూ.1,250 డిస్కౌంట్ లభిస్తుంది. ఈఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేసే వారికి మరో రూ.2,000 డిస్కౌంట్ అందిస్తుంది. అంటే రూ.38,749లకే లభిస్తుందీ ఫోన్.

**విజయా సేల్స్, రిలయన్స్ డిజిటల్‌లో డిస్కౌంట్లు ఇలా...** ప్రస్తుతం క్రోమాలో ఐ-ఫోన్ 13 ఫోన్ రూ.49,900లకు లభిస్తుంది. విజయ్ సేల్స్ కింద ఐ-ఫోన్ 13 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.48,900లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్ కార్ట్, రిలయన్స్ డిజిటల్ సేల్ లో రూ.49,900 పలుకుతుంది. ఈ ధరలతో పోలిస్తే ఐ-ఫోన్ 13 ఫోన్ మీద అమెజాన్ భారీ డిస్కౌంట్ అందిస్తోంది.

## ఇండెక్స్ ఫండ్ల పనితీరు ఎలా ఉంటుంది?

ప్రస్తుతం ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు మంచి జోరుమీద ఉన్నాయి. వీటిలో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య కోట్లలోనే ఉంది. మ్యూచువల్ ఫండ్లలో రాబడులు ఎలా ఉంటాయో, రిస్క్ అదే విధంగా ఉంటుంది. కానీ ఎక్కువ రిస్క్‌కు దూరంగా ఉండాలనుకునేవారికి ఇండెక్స్ ఫండ్లు చాలా వరకు సరిపోతాయి. ఇండెక్స్ ఫండ్లు తక్కువ ఖర్చుతో లభిస్తాయి. ఈ ఫండ్లు తక్కువ అస్థిరతను కలిగి ఉండి, సంబంధిత సూచికల పనితీరుకు అనుగుణంగా ప్రస్తుతం మెరుగైన రాబడిని అందిస్తున్నాయి. **ఇండెక్స్ ఫండ్లు..** నిఫ్టీ 50 లేదా సెన్సెక్స్ వంటి బెంచ్‌మార్క్ సూచికల పనితీరును జాగ్రత్తగా ట్రాక్ చేయడం ద్వారా ఇండెక్స్ ఫండ్లు పనిచేస్తాయి. ఫండ్ మేనేజర్ మొదట ఇండెక్స్‌ను నిర్ణయించి, ఆపై ఫండ్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేయడం ద్వారా ప్రక్రియను ప్రారంభిస్తారు. ఇండెక్స్ ఫండ్లు నిఫ్టీ 50, నిఫ్టీ నెక్ట్స్ 50, నిఫ్టీ 100 లాంటి వివిధ రంగాల స్టాక్ సూచీలను ప్రతిబింబిస్తాయి. వ్యక్తిగత స్టాక్స్‌ను ఎంచుకునే పోర్ట్‌ఫోలియో మేనేజర్ వలె కాకుండా, ఇండెక్స్ ఫండ్ సూచీల స్టాక్స్ సమూహాన్ని కలిగి ఉంటుంది. (నిఫ్టీ), (సెన్సెక్స్) వంటి స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీల్లో ఉండే స్టాక్స్‌లో ఇండెక్స్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేస్తుంది. సూచీలో ఏయే షేర్లు, ఎంతెంత నిష్పత్తిలో ఉన్నాయో..అవే షేర్లలో దాదాపు అంతే నిష్పత్తిలో పెట్టుబడులు పెడుతుంది. పోర్ట్‌ఫోలియోలో పెద్ద మార్పేమీ ఉండదు. ప్రామాణికంగా తాము అనుసరించే సూచీ ఇచ్చే స్థాయిలో లేదా దానికి మించిన రాబడులు అందించేందుకు ఇండెక్స్ ఫండ్ ప్రయత్నిస్తుంది. స్టాక్స్ ఎంపికలో ఫండ్ మేనేజర్ ప్రమేయం ఉండదు. అలాగే, ఇండెక్స్ ఎంత బాగా పనిచేస్తుందనే దాని ఆధారంగా మీరు ఫండ్ పనితీరును సులభంగా ట్రాక్ చేయొచ్చు. ఇండెక్స్ ఫండ్ గురించి తెలుసుకోవడానికి దేశంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఇండెక్స్ ఫండ్ల గురించి తెలుసుకోవాలి, అవి.. బ్రాడ్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్లు: విస్తృత మార్కెట్ ఇండెక్స్ ఫండ్ పెద్ద మార్కెట్ విభాగాన్ని ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు..నిఫ్టీ 100, నిఫ్టీ 500 సూచికల ఆధారంగా ఉంటాయి. ఇవి పెట్టుబడిదారులకు వివిధ రంగాల్లోని విస్తృత శ్రేణిని పరిచయం చేస్తాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇండెక్స్ ఫండ్లు: ఈ ఇండెక్స్ ఫండ్లు విభిన్నతను సాధించడానికి స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్ వంటి మార్కెట్ క్యాపిటలైజేషన్లలోని సంబంధిత స్టాక్స్‌లో పెట్టుబడి పెడతాయి. ఈక్వల్ వెయిట్ ఇండెక్స్ ఫండ్లు: నిఫ్టీ 50 ఇండెక్స్‌ను తీసుకుంటే, ఇండెక్స్‌ను తయారు చేసే 50 స్టాక్స్ వేర్వేరు వెయిటేజీ కలిగి ఉంటాయి. నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్‌లో నిఫ్టీలో ఉన్న 50 స్టాక్స్ సమానమైన వెయిటేజీతో ఉంటాయి. ఒక్కొక్కటి 2% వెయిటేజీతో ఉంటుంది. సెక్టార్ ఆధారిత ఇండెక్స్ ఫండ్లు: సెక్టార్-ఆధారిత ఇండెక్స్ ఫండ్లు ఒకే రంగానికి చెందిన కంపెనీల స్టాక్స్‌లో పెట్టుబడి పెడతాయి. ఉదాహరణకు, నిఫ్టీ బ్యాంకు, నిఫ్టీ , నిఫ్టీ టెక్నాలజీ, నిఫ్టీ హెల్త్‌కేర్ మొదలైనవి. అంతర్జాతీయ ఇండెక్స్ ఫండ్లు: అంతర్జాతీయ ఇండెక్స్ ఫండ్లు 500, హ్యాంగ్ సెంగ్, నాస్‌డాక్ వంటి విదేశీ సూచికలను ట్రాక్ చేస్తాయి. ఈ ఫండ్లు అంతర్జాతీయ మార్కెట్లకు చేరువ అవుదామనుకుంటున్న పెట్టుబడిదారులకు అనువైనవి. రాబడి ఈ ఫండ్లలో కూడా స్వల్ప కాలానికి పెట్టుబడులపై రిస్క్ ఉంటుంది. అయితే, ఈ ఫండ్లు దీర్ఘకాలంలో మంచి రాబడి అందించే అవకాశం ఉంది. వీటిలో కనీసం 10 సంవత్సరాలు పెట్టుబడి పెట్టడం మంచిదని నిపుణుల అభిప్రాయం. గత రెండు దశాబ్దాల్లో నిఫ్టీ 50 సగటు 14% ఉంది. ఈ ఫండ్లు మార్కెట్‌లోకి కొత్తగా ప్రవేశించేవారికి చాలా అనుకూలమైనవి అని చెప్పొచ్చు. ప్రయోజనాలు.. మార్కెట్ వృద్ధిలో భాగస్వాములు కావడానికి సులభమైన, ప్రభావవంతమైన మార్గాన్ని కోరుకునే



పెట్టుబడిదారులకు ఇండెక్స్ ఫండ్లు ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గం. పన్ను ప్రయోజనాలు, తక్కువ వ్యయ నిష్పత్తులు, వైవిధ్యం, దీర్ఘకాలంలో స్థిరమైన పనితీరు వంటి ప్రయోజనాలతో, మదుపుదార్లకు ఇండెక్స్ ఫండ్లు గొప్ప పెట్టుబడి ఎంపిక అని మార్కెట్ నిపుణుల అభిప్రాయం. ఫీజులు.. ఇతర మ్యూచువల్ ఫండ్లు, ఈటీఎఫ్‌ల వలె కాకుండా ఇండెక్స్ ఫండ్లకు ఫండ్ మేనేజర్ల క్రియాశీల నిర్వహణ అవసరం లేదు. ఫలితంగా తక్కువ అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు ఉంటాయి. మేనేజర్లు నిరంతరం ఫండ్లను సర్దుబాటు చేయడం ఉండదు. అందుచేత, ఇతర ఫండ్ల మాదిరిగా కాకుండా, ఇండెక్స్ ఫండ్లు పెద్దగా నిర్వహణ అవసరం లేకుండా పనిచేస్తాయి. ఈ కారణంగానే వీటిపై ఫండ్ హౌస్‌లు తక్కువ రుసుమును వసూలు చేస్తాయి. పెట్టుబడి ఎలా?... డీమ్యాట్ ఖాతా ఉన్న ఎవరైనా భారత్‌లోని ఇండెక్స్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. డీమ్యాట్ ఖాతా లేకపోయినా ఏదైనా బ్రోకరేజ్ ప్లాట్‌ఫాంతో దాన్ని తెరవొచ్చు. ఇండెక్స్ ఫండ్లను అన్ని ఆన్‌లైన్ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫామ్స్ అందిస్తాయి. మీరు అగ్రిగేటర్ ప్లాట్‌ఫాంను ఎంచుకోవచ్చు. ఇంకా నేరుగా వెబ్‌సైట్ ద్వారా కూడా పెట్టుబడి పెట్టొచ్చు.

గమనిక: ఇండెక్స్ ఫండ్లతో సహా అన్ని మ్యూచువల్ ఫండ్లకు వివిధ స్థాయిల మార్కెట్ రిస్క్ ఉంటుంది. రాబడులు తప్పనిసరిగా లభిస్తాయని హామి లేదు, కొన్నిసార్లు నష్టాలూ రావచ్చు. పెట్టుబడి పెట్టే ముందు ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించడం మేలు.

## మరోసారి కొత్త రికార్డులకు చేరిన సూచీలు..


### 86వేలకు చేరువైన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. ఇటీవల సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న బెంచ్ మార్క్ సూచీలు మరోసారి కొత్త రికార్డులను నమోదు చేశాయి. సూచీలు ఉదయం ఫ్లాట్‌గా మొదలయ్యాయి. చివరి సెషన్‌లో ఆటో, మెటల్ షేర్ల మద్దతుతో జీవితకాల గరిష్ఠాలను తాకాయి. క్రితం పోలిస్తే సెన్సెక్స్ గురువారం ఉదయం 85,167.56 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 85,106.74 పాయింట్ల కనిష్ఠానికి తగ్గిన సెన్సెక్స్.. 85,930.43 పాయింట్ల గరిష్ఠానికి చేరి 86వేల పాయింట్లకు చేరువైంది. చివరకు 666.25 పాయింట్ల లాభంతో 85,836.12 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం లాభాల భాటలో కొనసాగింది. ఇంట్రాడేలో 26,250.90 పాయింట్లకు చేరి ఆల్ టైమ్ రికార్డు హైకి చేరింది. చివరకు 211.90 పాయింట్ల లాభంతో.. 26,216.05 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీలో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభాల్లో కొనసాగగా.. ఓఎన్‌జీసీ, సిప్లా, దివిస్ ల్యాబ్స్, హీరో మోటోకార్ప్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి. సెక్టార్లలో మెటల్, ఆటో 2 శాతం చొప్పున, ఎఫ్ఎంసీజీ,



పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒకశాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. క్యాపిటల్ గూడ్స్ ఇండెక్స్ 0.5 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం దిగజారింది.

## గూగుల్ పిక్సెల్ 9 ఫోన్లపై ఫ్లిప్‌కార్ట్ భారీ డిస్కౌంట్లు



గ్లోబల్ టెక్ కంపెనీ గూగుల్ తన గూగుల్ పిక్సెల్ 9 ఫోన్‌ను టెన్సార్ జీ4 ఎస్వోసీ, టైటాన్ ఎం2 సెక్యూరిటీ కో ప్రాసెసర్‌తో గత ఆగస్టులో ఆవిష్కరించింది. ఇప్పుడు ఈ ఫోన్ ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో భాగంగా డిస్కౌంట్ ధరపై అందుబాటులో ఉంది. నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తుందీ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్. 45వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4700 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. గూగుల్ పిక్సెల్ 9 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.79,999లకు మార్కెట్లో ఆవిష్కరించింది గూగుల్. ఐసీఐసీఐ క్రెడిట్ కార్డులు, ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై రూ.4,000 క్యాష్ బ్యాక్ ఆఫర్ చేస్తుంది. ఈఎంఐ ట్రాన్సాక్షన్లను అనుమతి ఇస్తుంది. దీంతో ఫోన్ ధర రూ.75,999 పలుకుతుంది. ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద పాత ఫోన్ పనితీరును బట్టి రూ.70 వేల లోపు ధరకు అందుబాటులో ఉంటుంది. ఇంతకుముందు గూగుల్ పిక్సెల్ 9 ఫోన్ ధర రూ.64,999లకు లభిస్తుందని ఫ్లిప్ కార్ట్ వెల్లడించింది. నెలకు రూ.13,334తో నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ప్రారంభం అవుతుంది. స్క్రీన్ గార్డులు, కేస్‌ల కోసం ఫ్లిప్ కార్ట్ అదనంగా 15 శాతం కాంబో ఆఫర్ అందిస్తుంది. దీంతోపాటు గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఎక్స్ఎల్, గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ ఫోన్లపైనా ఫ్లిప్ కార్ట్ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తోంది. గూగుల్ పిక్సెల్ 9 ఫోన్ కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్రొటెక్షన్ తోపాటు 6.3 అంగుళాల (1080ఐ2424 పిక్సెల్స్) యాక్చువా ఓలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. టెన్సార్ జీ4 ఎస్వోసీ, టైటాన్ ఎం2 సెక్యూరిటీ కో ప్రాసెసర్లతో పని చేస్తుంది. డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 48-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉంటాయి. 45వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, క్యూఐ సర్టిఫైడ్ వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతోపాటు 47000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది.

# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం: ఎస్పీ శ్రీనివాసరావు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు




**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 26(నినాదం న్యూస్):** చాకలి ఐలమ్మ గారు ఎంతోమందికి పూర్తి దాయకంగా నిలిచారని, అన్యాయానికి ఎదురొడ్డి, పోరాడి మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత అని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజే శారు.ఈరోజు జిల్లా పోలీస్ కార్యాల యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ చిత్రపటా నికి పూలమాల ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణలోని వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సం తానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. 1940–44 మధ్య కాలంలో విస్నూ ర్‌లో దేశ్‌ముఖ్, రజాకర్ల అరాచకాలపై ఎదురు తిరిగిన పోరాట యోధు రాలు ఐలమ్మ గారని అంతేకాకుండా, చాకలి ఐలమ్మ కవయిత్రి,రచయిత్రి సామాజిక కార్యకర్త అని అనేక కథ లు, నాట కాలు, రచించారని ఈమె రచనలకు గానూ అనేక పురస్కారాలు కూడా పొందడం జరిగిందని, ము ఖ్యంగా తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహి ళలలో స్ఫూర్తి నింపిన వీర వనిత అని తెలియజేశారు.భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ అని తెలియ జేశారు. తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరం నుండి ఐలమ్మ జయం తి రోజును అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలు ఎప్పుడు కూడా అధైర్య పడద్దని ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని ఏదైనా సమస్య ఎదురైన ప్పుడు ధైర్యంగా ఎదురండి పోరాడా లని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐలు సతీష్, రానాప్రతాప్, కేశవు లు, ఆర్ఐ లు పెద్దయ్య అంజన్న, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల కళాశాల ప్రిన్సిపల్ స్వరూపను సస్పెండ్ చేయాలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి,పరుష పదజాలంతో అసభ్య సంభాషణతో విద్యార్థులను మానసికంగా క్షోభకు గురిచేస్తు వేధిస్తున్న ప్రిన్సిపల్ స్వరూపను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రదీప్ కుమార్ సబ్బని రాజేంద్రప్రసాద్,పసుల వెంకటేష్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హాస్టల్ లోకి వెల్లి తమ కళాశాలలో ఎందుకు చేరడం లేదని,కో ఎడ్యుకేషన్ కళాశాలలో ఎందుకు చేరుతున్నారంటు విద్యార్థినీలను చెప్పరాని మాటలతో ప్రిన్సిపల్ వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈ విషయమై విద్యార్థినిల సమస్యలను విద్యార్థి సంఘాలు జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా కళాశాలలో విచారణ ప్రారంభించారని,విచారణ అనంతరం ఆమేపై చర్యలు తీసుకుంటామని డిఐఈఓ హామీ ఇచ్చినట్లు వారు వివరించారు.విద్యార్థినీలను అసభ్య పదజాలంతో దూషించిన ప్రిన్సిపల్ ను వెంటనే విధుల నుంచి తొలగించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### వేతనం బిల్ చెయ్యకుండా వేధిస్తున్న

## ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చెయ్యాలి..



**బెల్లంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో గెస్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న తాను పనిచేసిన ఏప్రిల్,మే నెలల వేతనం బిల్లు చేయకుండా వేధిస్తున్న ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని అతిథి లెక్చరర్ కొండగొర్ల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఈమేరకు గురు వారం ఆయన కళాశాల ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. 2023–24 విద్యా సంవత్సరంలో పనిచేసిన నాటి ప్రిన్సిపల్ అవినీతిని బయటపెట్టినందుకు కక్ష్యగట్టి ఏప్రిల్,మే నెలల వేతనాలు అన్యాయంగా కోతలు పెట్టారని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పని చేస్తున్న ప్రిన్సిపాల్‌కి దరఖాస్తు పెట్టి 45రోజులు గడుస్తున్నా ఆయన సైతం బిల్ చెయ్యకుండా, బదిలీపై వెల్లిన అవినీతి ప్రిన్సిపల్,ప్రస్తుత ప్రిన్సిపల్ కాంపెల్లి శంకర్ ఒక్క నెల బిల్ కూడా చెయ్యకుండా మానసికంగా వేధిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం తాను కళాశాలలో కొనసాగలంటే ఆయన చెప్పినట్లు వినాలని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తన వేతన బిల్ చెయకుండా వేధిస్తున్న ప్రిన్సిపల్ ని సస్పెండ్ చెయ్యాలని తెలంగాణ ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరారు..

## యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 26(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,టాస్క్ ద్వారా నిర్వహించే మినీ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని టాస్క రీజినల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 1 న జిల్లా కేంద్రంలోని టాస్క్ కార్యాలయం (పాత కలెక్టర్ భవనం) లో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాను డిగ్రీ పూర్తి చేసి వయసు 30 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు టాస్క్ కార్యాలయం సంప్రదించవచ్చని సూచించారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**మంథని సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ముత్తారం తహసిల్దార్ కార్యాలయాన్ని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమా నాయక్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గ్రీన్ఫీల్డు హైవే కింద పోతున్న భూములకు 76 శాతం డబ్బులు మొదటి విడితగా ముట్టాయని అన్నారు. ఇంకా 24 శాతం పెండింగ్లో ఉన్నాయన్నారు. మండలంలో ఓటర్ జాబితో బాగంగా ఇంటింటికి సర్వే 99శాతం పూర్తి చేశారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సర్టిఫికెట్స్ సంబందించిన ధరకాస్తులూ ఎలాంటి పెండింగ్లు లేవన్నారు. అనంతరం బిఎల్ఎలకు కిట్లు అందించారు. ఆయన వెంట తహశీల్దార్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, గిర్దావర్ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.


## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ పోరాట యోధురాలు,వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం, తెలం గాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ మేనేజర్ అలిమొద్దీన్, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, మున్సిపల్ సిబ్బందిలతో పాటు గాజుల హరీష్ పలువురు పాల్గొన్నారు.

## గంగాపురి సమీపంలో ఇసుక లారీ బోల్తా



**మంథని, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని గంగపురి గ్రామ సమీపంలో రైస్ మిల్లు దగ్గర ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.అడవి సోమన పల్లి నుండి కరీంనగర్ కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగపురి గ్రామ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాడి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది,డ్రైవర్? మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.సమాచారం అందుకున్న స్థానికులు,తోటి లారీ డ్రైవర్లు... క్యాబిన్?లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి ఊపిరి పీల్చుకు న్నారు..

## మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి,ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్,వి. కే రవి, హెల్త్ డిపార్ట్మెంట్ వారు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన రాజయ్య.. సన్మానించిన ఉపాధ్యాయులు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** మండల నూతన ఎంఈఓగా గురువారం రాజయ్య పదవి బాధ్యతలు స్వీ కరించారు. పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ రాజయ్యని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మహేశ్వ ర్,ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్ రావు,జిల్లా కార్యదర్శి రాజేశం, మండల అసోసియేట్ అధ్యక్షులు శివశరణం, రాష్ట్ర బాధ్యులు దూడం సురేష్, పిఎస్ హెచ్ఎం విద్యాసాగర్‌లతోపాటు ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు జె కృష్ణమూర్తి ,వీణ,నాగజ్యోతి,స్వప్న,సి ఆర్ పి సదానందం, సిసిఓ రజియాలతోపాటు పలువురు పాల్గొ న్నారు.

# పెద్దబూదలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ అవగాహన



**బెల్లంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)** గంజాయి రహిత సమాజానికై ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని పెద్దబూద గ్రామంలో తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతు రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశానుసారం,మంచిర్యాల డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ల సూచనల మేరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.యువత గంజాయి బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, అదేవిధంగా గంజాయి అమ్మినా,సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా గంజాయి అమ్మినా,సేవించినా అలాంటి వారు వివరాలను స్థానిక పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పోలీస్ జాగిలాల ద్వారా గంజాయి సేవించేవారు,గంజాయి రవాణా చేసేవారి పట్ల అనుమానం ఉన్న వ్యక్తులను విచారించారు.సైబర్ క్రైం,డయల్ 100,షీ టీం పనితనం,గుడుంబా వినియోగం వలన కలిగే నష్టాలను,మోటార్ వెహికల్ చట్టాలు,మంత్ర తంత్రాల మూఢనమ్మకాల వలన కలిగే నష్టాలు,యువత చదువు,సంస్కారం వలన కలిగే లాభాలను వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో 38వాహనాలలో 30ద్విచక్ర వాహనాలు,8ఆటోలు ను సీజ్ చేసి ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు.అదేవిధంగా 9వేల550 విలువైన మద్యం సీజ్ చేసి ముగ్గురుపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల,టూ టౌన్ ఎస్ఐ లు రమేష్,మహేందర్,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**మంథని టౌన్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మంథని రజక సంఘం నాయకులు గురువారం వేరువేరుగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రజక సంఘం నేతలు సైతం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటాన్ని, నాటి దొరల ఆగడాలను, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసిన తీరును వారు కొనియాడారు. ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏ గోల పుశంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, ఆరేల్లి కుమార్, గొబ్బూరి వంశీ, ఇర్ఫాన్, కనవేన శ్రీనివాస్, ఆసిఫ్ ఖాన్, రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, పోతరాజు సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్నామని వినతి



**మంథని టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** గత రెండు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నా మని మంథని పట్టణానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల పార్ట్ టైం ఉపాధ్యాయులు గురువారం ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కువినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి తమకు న్యాయం చేయవలసిందిగా వారు వేడుకున్నారు.సాధ్యమైనంత త్వరగా పార్ట్ టైంటీచర్లకు జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్ట్ టైం ఉపాధ్యాయులు పున్నం, అరవింద్, రమేష్, శ్రావణ్ కుమార్, రాజేష్, రమేష్, రాజమౌళి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, అనిత, లింగయ్య, ఆనంద్, రవీందర్, కార్తీక్, సడవలి, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయక మని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు తంగల్లపెల్లి బాపు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు తంగల్లపెల్లి వెంకటేశం, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జక్కుల ప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు కేంద్రీయ విద్యాల యం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు క్రీడా రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈక్రమంలో కేంద్రీయ విద్యాలయం కొరకు స్వంత భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో దాదాపు 26 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విద్యా లయ భవన నిర్మాణ పనులను గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ




**కాగజ్ నగర్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** పెత్తందార్ల దోపిడితనానికి అడ్డు నిలిచి తెలంగాణ తెగువతో మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కాగజ్ నగర్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సతీష్ అన్నారు. కళాశాల ఆవరణలో ఎన్‌సిసి ప్రోగ్రాం అధికారి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహిం చిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో భాగంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అంత గొప్ప వనితకు తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అధికారికంగా ఆమె జయంతి వేడుకలు నిర్వహించడం ఆహ్వానించదగ్గదన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు




**బెల్లంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించే సఫాయి మిత్ర సురక్ష శివార్స్ 2024 కార్యక్రమంలో భాగంగా నిత్యం పట్టణ పరిశుభ్రత కోసం కృషి చేసే పారిశుధ్య కార్మికులకు,మున్సిపల్ సిబ్బంది కి డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులు అందజేశారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లు సిబ్బందికి వర్కింగ్ కిట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతు పట్టణ పరిసరాల పరిశుభ్రత కోసం నిత్యం కృషి చేసే పారిశుద్ధ కార్మికులకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించమన్నారు. అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలో కూడా ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటివరకు 21వార్డులలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని,అక్టోబర్ 2లోపు అన్ని వార్డులలో పూర్తిస్థాయిలో మెడికల్ క్యాంప్ లు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త రూబియ,టిఎంసి దుర్గయ్య మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత బస్సుల పేరుతో విద్యార్థులను ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- ఏబీవీపీ నాయకులు కళ్లెం సూర్య ప్రకాష్, అకుర్వ మహిపాల్
- చేవెళ్ల శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



**చేవెళ్ల సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ఉచిత బస్సుల పేరుతో ఇటు విద్యార్థులను,అటు ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ళ శాఖ అధ్యర్యం లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో బస్సుల సంఖ్య పెంచాలని ఉచిత బస్సుల పేరు తో విద్యార్థులను ప్రజలను మోసం చేస్తుందని విద్యార్థులు కింద పడుతున్న అదికారులు మరియు ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని మండి పడ్డారు. అన్ని గ్రామాలకు బస్సులు రావడం లేదని రాకపోతే విద్యార్థులు ఎలా కళాశాలలకు పాఠశాలకు వస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమన్ని ఉద్రిక్తం చేసింది కుడా విద్యార్థులె అని అది మర్చిపోయి ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, మండిపడ్డారు. సమస్య కొనసాగితే ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని తెలిపారు. ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుర్వ మహిపాల్, హరికృష్ణ, శివ, కిషోర్, విజయ్, ప్రశాంత్, అనిల్, నితీష్, విష్ణు,హరికిష్ణ, ప్రణయ్, హరీష్, శివకుమార్, ఆకాశ్, శివరాజేష్, శంకర్ , ప్రవళిక, నవ్య లక్ష్మి, అశ్విని, అఖిల, తదితర విద్యార్థి నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వరమే న్యాయం అందించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్టలకు లోబడి న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో వున్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కెనంత వరకు న్యాయం చేయాలని, ప్రజా వాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని,పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోద్కెన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకోనేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనీఖీలు నిర్వహించాలని,

అలాగే రోడ్డు ప్రమాదాల నివార ణకు రోడ్డు సెప్టీ విభాగంతో కల్సి పనిచేయాలని. ముఖ్యంగా రొడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకొవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్, సురేష్ కుమార్, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గోన్నారు.

## శిథిలం.. ఎమ్మార్సీ భవనం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్సీ భవనం శిథిలావస్థకు చేరింది. భవనం మెయిన్ పిల్లర్లు క్రాక్ ఇవ్వడంతో భవనం ఎప్పుడు కూలుతుందోనని ఆఫీస్ లో పనిచేసే సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారు. వర్షం వచ్చిందంటే చాలు భవనంపై స్లాబ్ నుంచి వర్షపు నీరు కురుస్తుండడంతో సిబ్బంది విధులకు ఆటంకం కలుగుతోంది. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలచి పాములు, విషపు పురుగులు వస్తున్నాయని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ భవనం నుంచి ఆఫీసును వేరే భవనంలోకి మార్చాలని కోరుతున్నారు. - (అజ్మీరా దాకు నాయక్, భూపాలపల్లి బ్యూరో)

## అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు తప్పవు

- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని తనుగుల వావిలాల మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు లారీలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గతంలో రెవెన్యూ అధికారులు అక్రమంగా నిలువ చేసిన ఇసుక దంపులను సీజ్ చేసి టెండర్ నిర్వహించగా దానిని కొంతమంది వ్యక్తులు టెండర్ దక్కించుకొని అక్కడ నుండి ఇసుకను రవాణా చేస్తున్నారు. కానీ రెవెన్యూ అధికారులు వారికి అప్పగించిన ఇసుక డంపు నుండి ఇసుక రవాణా చేస్తూనే మానేరు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ అదే ఇసుక డంపు లో తిరిగి పోస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా ఎలాంటి అనుమతులు లేని నాలుగు లారీలు పట్టు బడినట్లు సిఐ తెలిపారు. రెవెన్యూ అధికారులు అప్పగించిన ఇసుకను కాకుండా అదనంగా మానేరు నుండి ఇసుకను తోడి ఆ డంపు లో కలుపుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఇలాంటివి పునరావృతం అయితే వారిపై పిడి యాక్ట్ మోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

## పచ్చదనమంటే ఇదేనేమో



విద్యుత్ లైన్లకు తగులుతున్నాయని ఎన్పీడీసీఎల్ సిబ్బంది హరితహారం చెట్లను చాలా చోట్ల నరికి వేశారు. విద్యుత్ సరఫరాకు సమస్య ఉంటుందని కాబోలు. కానీ విద్యుత్ తీగలకు అల్లుకుంటున్న తీగెలు పచ్చదనం అనుకుంటున్నారేమో గానీ తొలగించడంలో అశ్రద్ధ వహిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని బస్ డిపో పక్కన విద్యుత్ స్తంభంతోపాటు తీగలకు పచ్చదనం అల్లుకుపోయింది. ఇదొక్కటే కాదు.. జిల్లాలోని పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొన్నది. విద్యుత్ శాఖ ఉద్యోగులకు మాత్రం ఇదేమి సమస్యగా కనిపించడం లేదు. విచిత్రమే మరి

(కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్)

## చాకలి ఐలమ్మ పోరాట పటిమ అందరికీ ఆదర్శం : ఎస్‌పి రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** భూమి కోసం, భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటం చేసి, మహిళల్లో పోరాట స్ఫూర్తి ని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు పిలుపునిచ్చారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద ఎస్‌పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ 1895 సెప్టెంబరు 26న జన్మించి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అన్నారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మకి దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటంచేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని కొనియాడారు. ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని అన్నారు. 1985 సెప్టెంబర్ 10న మరణించారని, ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఎవరికైనా సమస్య ఉందని తెలిస్తే మన వంతు సహాయంగా న్యాయపరంగా వారి తరఫున పోరాడే విధంగా మనం జీవనాన్ని సాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపనకోసం బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్




ఇన్స్పెక్టర్ జితేందర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ ఏవో జయరాజు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీకి లైన్ క్లీయర్ అయ్యే చాన్స్

### సున్నిత అంశాలు తొలగించాలని సూచన




కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్రం విడుదలకు లైన్ క్లియర్ అయ్యేలా కనిపిస్తోంది. చిత్ర విడుదలకు కేంద్ర సెన్సార్ బోర్డ్ బ్రేకులు వేసిన విషయం తెలిసిందే. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సినిమా ఈ నెల 6న విడుదలకావాల్సి ఉంది. 1975- 77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సిని మాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. అయితే ఈ సినిమాలో సిక్కుల మనోభావాలను కించ పరిచే సన్నివేశాలు ఉన్నాయని, ఆపరేషన్ బ్లూస్టార్ నేపథ్యంలో తీసిన సన్నివేశాలు వివాదాస్పదంగా ఉన్నాయని సెన్సార్ బోర్డ్ విడుదలకు అనుమతిని నిరాకరించింది. దీంతో కంగన టీమ్ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో సెప్టెంబర్ 25లోగా ఒక నిర్ణయానికి రావాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ అంశంపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. సినిమాలో కొంత సున్నితమైన కంటెంట్ ఉందని.. వాటిని తొలగిస్తే సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ బోర్డు కోర్టుకు తెలియజేసింది. దీంతో నిర్మాణ సంస్థ సెన్సార్ బోర్డు సూచనలపై నిర్ణయం తీసుకోవడానికి సమయం కోరింది. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబర్ 30కి వాయిదా వేసింది. ఈలోగా నిర్ణయం తీసుకోవాలని నిర్మాణ సంస్థను కోర్టు ఆదేశించింది. ఈ పరిణామాలతో 'ఎమర్జెన్సీ' విడుదలకు త్వరలో చిక్కులు తొలుగుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## సత్యం సుదందరం విజయాన్ని అందుకోవాలి

### చిత్రం విడుదల సందర్భంగా సాయిదుర్గా తేజ్ పోస్ట్

కార్తి, అరవిందస్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మెయ్య జగన్'. ఈ సినిమా విడుదలను ఉద్దేశించి తాజాగా సాయిదుర్గా తేజ్ కార్తి , అరవింద స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మెయ్యాజగన్' . 'సత్యం సుందరం' పేరుతో ఇది తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. సెప్టెంబర్ 28న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో తాజాగా సాయిదుర్గా తేజ్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా ఘన విజయాన్ని అందు కోవాలని ఆకాంక్షించారు. అద్భుతమైన చిత్రం 'సత్యం సుందరం' త్వరలో థియేటర్లలో విడుదల కానుంది. మనసుని హత్తుకునే చిత్రాలు తెరకెక్కించే దర్శకుడు ప్రేమ్ కుమార్, కార్తి అన్న కాంబినేషన్‌లో ఈ సినిమా రూపుదిద్దుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అరవిందస్వామి, సూర్య, జ్యోతికతోపాటు చిత్రబృందం మొత్తం మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు. దీనిపై కార్తి స్పందించారు. బ్రదర్.. ప్రేమ, ఆప్యాయ తతో మీరు ఎల్లప్పుడూ మంచి మనసు చాటుకుంటారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఈ పోస్టులు సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అను కోకుండా ఓ పెళ్లి వేడుకలో కలుసుకున్న సత్యం, సుందరం అనే ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే కథగా సి.ప్రేమ్ కుమార్ దీనిని తీర్చిది ద్దారు. 2డీ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై సూర్య, జోతికలు నిర్మిం చారు. ఎలాంటి కమర్షియల్ హంగులు, యాక్షన్ సన్నివేశాలు లేకుండా మనసుని హత్తుకునే కథగా దీనిని రూపొందించినట్లు చిత్రబృందం ఇప్పటికే తెలిపింది. ఈ సినిమా తప్పకుండా విజయం అందుకుంటుందని సూర్య చెప్పారని ఇటీవల కార్తి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

## అబుదాబి వేదికగా ఐఫా వేడుకలు

### ప్రత్యేక నృత్యప్రదర్శనకు సిద్ధమైన నటి రేఖ




సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా సెప్టెంబర్ 27 నుంచి 29 వరకు జరగనుంది. ఈ సినీ పండగ ఐఫా 2024 కోసం ఇప్పటికే సెలబ్రిటీలు అక్కడికి చేరుకున్నారు. ఇక ఈ ఈవెంట్‌లో సీనియర్ నటి రేఖ నృత్య ప్రదర్శన ప్రత్యేకం కానుంది. ప్రతి ఏడాది తన డ్యాన్స్‌తో ఆకట్టుకునే రేఖ ఈ ఏడాది కూడా ప్రత్యేకత చాటుకోనున్నారు. 150 మంది డ్యాన్సర్లతో 22 నిమిషాల పాటు వేదికపై డ్యాన్స్ చేయనున్నారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ ఆనందం వ్యక్తంచేశారు. 'ఐఫాకు ఎప్పుడూ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇది అవార్డుల వేడుక మాత్రమే కాదు కళ, సంస్కృతి, ప్రేమను సూచిస్తుంది. ఐఫా వేదిక నాకు సొంత ఇంటిలా అనిపిస్తుంది. అందమైన ప్రదర్శనతో ఈ వేదికపై భారతీయతను చాటడం నాకు లభించిన ఓ అవకాశం. ఇంత గొప్ప ఫెస్టివల్‌లో మరోసారి భాగం కావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఐఫా 24వ ఎడిషన్‌లో మీ అందరితో కలిసి మధురమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి ఎదురుచూస్తున్నాను. ఈ ప్రయాణం ఎప్పటికీ మర్చిపోలేనిది' అని చెప్పారు. ఈ ప్రదర్శనకు ఆమె మనీష్ మల్హోత్ర ప్రత్యేకంగా డిజైన్ చేసిన క్యాస్టూమ్‌ను ధరించనున్నారు. ఈ ఏడాది జరగనున్న ఐఫా వేడుకలకు బాలీవుడ్ స్టార్స్ హోస్ట్‌లుగా వ్యవహరించనున్నారు.

### పవన్ కల్యాణ్ రియల్ లైఫ్ హీరో: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రియల్ లైఫ్ హీరో అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా అభిమానులు, నెటిజన్లతో తరచూ ఇంటరాక్ట్ అవుతూ నెటిజన్ల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చే ఆయన తాజాగా పవన్‌కల్యాణ్ గురించి మాట్లా డారు. ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పవన్‌పై ప్రశంసల వర్షం కురిపిం చాడు. 'కృష్ణవంశీగారు మీ సినిమాలంటే మాకెంతో గౌరవం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో చర్చనీయాంశంగా మారిన అంశంపై అనుభవం ఉన్న దర్శకుడిగా మీ అభిప్రాయాన్ని తెలుసుకోవా లనుకుంటున్నాం' అని ఎక్స్‌లో నెటిజన్ అడగగా దానికి ఆయన సమాధానమిచ్చారు. 'మన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. అవినీతి మయంగా మారిన రాజకీయాల్లో ఓ వ్యక్తి విలువలు, విశ్వాసాలు నింపేందుకు కష్టపడుతున్నాడు.


## హాలీవుడ్ స్థాయిలో దేవర నిర్మాణం : అనిరుధ్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన అభిమానులు, సినీ ప్రియులను అలరించేందుకు ఎన్టీఆర్ 'దేవర'తో సిద్ధమయ్యారు. యంగ్‌టైగర్ జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ జంటగా నటించిన ఈ సినిమా రికార్డు స్థాయిలో ప్రీ సేల్స్ రాబట్టి అంచనాలను అమాంతం పెంచేసింది. ఎన్టీఆర్ నుంచి దాదాపు ఆరేళ్ల సుదీర్ఘ గ్యాప్ తర్వాత వస్తున్న సోలో సినిమా ఇదే కావడంతో అభిమానులు కూడా ఈ మూవీపై చాలా ఆశలు పెట్టుకున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ప్రతి వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంగీతం అందించిన అనిరుధ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకొని అంచనాలను రెట్టింపు చేశారు. 'బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందించే సమయంలో నేను ఆశ్చర్యపోయాను. ఇంత గొప్పగా సినిమాను ఎలా తెరకెక్కించారని ఆలోచిస్తూనే ఉన్నా. ఇది అద్భుతమైన యాక్షన్ డ్రామా. ఇలాంటి సినిమాలకు నేపథ్య సంగీతం అందించాలంటే మంచి ప్రయోగాలు చేయొచ్చు. ప్రేక్షకులకు ఫ్రెష్ అనుభూతిని కలిగించాలనే ఉద్దేశంతో 95 శాతం రీరికార్డింగ్ పనులను విదేశాల్లోనే పూర్తి చేశాం. 'దేవర' సినిమా చూస్తున్నప్పుడు మీకు 'అవెంజర్స్', 'బ్యాట్‌మ్యాన్' వంటి హాలీవుడ్ సినిమాలు చూసిన అనుభూతి కలుగుతుంది. ఈ సినిమాలో సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఎమోషన్, డ్రామా, యాక్షన్, ఆవేశం, అన్నీ ఉన్నాయి. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు అద్భుతమైన అనుభూతిని పొందుతారు. ఈ సినిమాను ఫస్ట్ డే, ఫస్ట్ షో చూడాలనుకుంటున్నా. కొరటాల శివ నన్ను హైదరాబాద్‌లో ఏ థియేటర్‌కు తీసుకెళ్లినా నాకు ఇష్టమే. అభిమానులతో కలిసి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నా. మేము ఈ సినిమాను ఎంత ఎంజాయ్ చేశామో వారు కూడా అదేస్థాయిలో ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ తెలుగు తెరపై



మెరవనున్నారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించారు. నందమూరి కల్యాణ్ రామ్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరించారు.




## అధికారికంగా... బ్లాక్ టిక్కెట్ల దందా

### కొత్త సినిమాల విడుదలలో నయా ట్రెండ్

అగ్ర హీరోల సినిమాలు విడుదల సందర్భంగా టిక్కెట్ల రేట్లు పెంచి రెండు వారాల్లోనే పెట్టిన పెట్టుబడి వచ్చేలా సినిమా నిర్మాతలు ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా వారికి రేట్లు పెంచుకునేందుకు సహకరిస్తున్నాయి. దీంతో టిక్కెట్లు అమాంతంగా పెరుగు తున్నాయి. అంతేమేరకు బ్లాక్ టిక్కెట్లు అమ్ముతున్నారు. ఇకపోతే మిడ్‌నైట్ ఫ్యాన్స్ షో, బెనిఫిట్ షోలు వేయడం ద్వారా మరింత గుంజేస్తున్నారు. తమ అభిమాన హీరో సినిమాను అందరికన్నా ముందుగా చూడాలని ఫ్యాన్స్ చూపించే ఉత్సాహాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. దాని కోసం ఎంత వెచ్చించడానికైనా అభిమానులు వెనకాడరు. దానిని ఆయుధంగా చేసుకుని బెనిఫిట్ షో నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహించిన 'దేవర' సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆరేళ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా తెరపై కనిపిస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఎగబడుతున్నారు. ఫ్యాన్స్ క్రేజ్‌ను బట్టి మెయిన్ సిటీల్లో అభిమానుల కోసం బెనిఫిట్ షోలు ఏర్పాటు చేయడం అనవాయితీ. ఇప్పుడు అగ్ర తారలు, భారీ బడ్జెట్ చిత్రాలకు ప్రభుత్వం కూడా అదనపు షోలు, టికెట్ రేట్ పెంచడం లాంటి వెసులుబాటు కల్పిస్తోంది. గురువారం అర్ధరాత్రి దేవర బెనిఫిట్ షోలను ఏర్పాటు చేశారు మేకర్స్. మిడ్ నైట్ షో ఒంటి గంటకు ప్రదర్శన జరగనుంది. హైదరాబాద్‌లో మొత్తంమీద 20కి పైగా థియేటర్స్‌లో మిడ్ నైట్ షోలు ప్లాన్ చేశారు. అయితే వీటిని ఆన్‌లైన్ బుకింగ్స్ పెట్టకుండానే డైరెక్ట్‌గా టికెట్లను అమ్ముతున్నారు. దీని వెనుక చిత్ర పరిశ్రమకు చెందిన కీలక వ్యక్తులతోపాటు కొందరు పీఆర్‌ఓలు ఉన్నారు. క్రేజీ సినిమాలు, స్టార్ హీరోల సినిమాలు విడుదల సమయంలో ఫ్యాన్స్ క్రేజ్‌ను క్యాష్ చేసుకుంటున్నారీ మూవీ టికెట్ మాఫియా ముఠాలు. దేవర సినిమా బెనిఫిట్ షో చూడాలంటే అక్షరాల రెండువేలు చెల్లించాల్సిందే! మామూలుగా మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో సినిమా టికెట్ ధర హై క్లాస్ అయితే రూ.500 ఉంటుంది. కానీ బెనిఫిట్ షో ధర ఆకాశాన్ని అందుకున్నట్లు రూ.2000 పలుకుతోంది. ఏఎంబీలో ఒక్కో స్క్రీన్ సీటింగ్ కెపాసిటీ 300 వరకూ ఉంటుంది. అంటే ఒక్క షో కి వసూలు చేసే మొత్తం ఆరు లక్షల రూపాయలు. బెనిఫిట్ షోకి ప్రత్యేకంగా కట్టాల్సిన టాక్స్ ఏమీ ఉండదు. షో నిర్వాహకులు హోల్ థియేటర్ బుక్ చేసుకుంటారు. అది కూడా టాక్స్‌తో కలిపే. ఇందులో ఖర్చులు పోగా దాదాపు సగానికి సగం తమ జేబులో వేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఇదొక దందాగా మారింది. ఇలాంటి వాటిపై ప్రభుత్వం కన్నేయాల్సి ఉంది. టిక్కెట్ల రేట్లు పెంచకుండా చూడాలి. హీరోలు కోట్లకుకోట్లు తీసుకుంటూ ప్రేక్షకులను గుల్ల చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741